నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
సోమవారం | సెప్టెంబర్ 17, 2023 | www.navatelangana.com

కుటుంబీకులతో కలసి అంగన్‌వాడీల నిరసన



నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీల కుటుంబీకులు

నవతెలంగాణ-రామారెడ్డి

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఏడవ రోజు మండలంలో ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్లు, ఆయాలు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు కుటుంబ సభ్యులతో కలిసి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడి టీచర్లను, ఆయాలను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పద్మజ, ఇందిరా, బొమ్మిడి సుజాత, వెంకటలక్ష్మి, గజ్జల సుజాత, అమృత, రాధా, తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూతో బాలుడు మృతి

- వ్యాధినిర్ధారించకుండానే పదిరోజుల పాటు ప్రయివేటులో చికిత్స



నవతెలంగాణ-రామారెడ్డి

డెంగ్యూ వ్యాధికి 11 నెలల బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని అన్నారం గ్రామాల్లో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన ఇల్లందుల సౌందర్య- అన్వేష్ ల 11 నెల కుమారుడు అధ్యంత్ జ్వరంతో కామారెడ్డి శిశు రక్ష ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం చేర్పించారు. పది రోజులకు డెంగ్యూ వ్యాధి అని హైదరాబాద్ తరలించగా మృతి చెందాడని స్థానికులు తెలిపారు. వ్యాధిని గుర్తించక, కాలయాపన చేసి, చికిత్స అందించని ఆస్పత్రి పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో

మతోన్మాదులకు బుద్ధిచెప్పాలి

- పోరాటంలో అడ్రస్ లేని వాళ్లు
- రాజకీయాల కోసం కులమతాల కొట్లాటగా వర్గీకరిస్తున్నారు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె. వెంకటేశ్
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సభ, ర్యాలీ



మాట్లాడుతున్న వెంకటేశ్



బైక్‌ర్యాలీ చేపట్టిన సీపీఐ(ఎం) శ్రేణులు

నవతెలంగాణ-నిజామాబాద్(మోపాల్)

'దయ్యాలు వేదాలు వల్లించినట్లు, ఆనాటి పోరాటానికి ఎలాంటి సంబంధం లేని వారంతా ఈరోజు రకరకాల పేర్లతో నాటి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటంలో ప్రాణాలు అర్పించిన 4,000 మంది పైగా అమరుల త్యాగాలను అవమాన పరుస్తున్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కులమతాలకతీతంగా ప్రజలు పోరాటం చేపడితే.. ఆ పోరాటానికి అసలు సంబంధమే లేని వ్యక్తులు వచ్చి మతాల మధ్య కొట్లాగా చిత్రీకరించి, ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నారని.. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో మతోన్మాదులకు బుద్ధి చెప్పాలని' సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జే వెంకటేష్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో ఆదివారం నిర్వహించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 76వ వార్షికోత్సవ వారోత్సవాలలో భాగంగా.. నాటి అమరవీరులని తలుచుకుంటూ.. వినాయక్‌నగర్‌లో గల చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి బైకు ర్యాలీతో రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద గల అంబేద్కర్ భవన్‌కు చేరుకున్నారు. అనంతరం వార్షికోత్సవ సభను పార్టీ జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె. వెంకటేశ్ హాజరై మాట్లాడారు. 'ఈ పోరాటం కులమతాలకు అతీతంగా జరిగిన పోరాటం. నైజాం వ్యతిరేక, నైజాం తొత్తులైన జమిందార్, జాకీర్ దారుల, సంస్థానాధీశులకు వ్యతిరేకంగా సాగిన పోరాటం. ఈ పోరాటం ముమ్మాటికీ కమ్యూనిస్టుల వారసత్వమే. ఇది చరిత్ర తెలిపిన నగ్నసత్యం. కానీ కొంతమంది ఈ పోరాటాన్ని ముస్లింలకు వ్యతిరేకంగా సాగిన పోరాటం అని చెప్పటం అసహ్యంగా, సిగ్గుచేటుగా అనిపిస్తుంది. ఇంకొంత మంది సమైక్యత పోరాటం అంటున్నారు. విలీన పోరాటం అంటున్నారు. విమోచన అంటున్నారు. ఇది ముమ్మాటికి అబద్ధం, పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్యను కాల్చి చంపింది విస్నూరు రామచంద్రారెడ్డి హిందూ కాదా.? ఆ పోరాటంలో ప్రాణాలర్పించిన తొలి ముస్లిం షేక్ బందగి ముస్లిం కాదా.? ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. ఇది హిందూ ముస్లిం పోరాటం కాదు. ఈ పోరాటం ఎక్కడ పుట్టింది? ఎలా పుట్టింది? ఎందుకోసం పుట్టింది? ఎవరు చేశారు? ఎవరిని వ్యతిరేకించి చేశారు? అన్న సంగతి తెలవని వాళ్ళు, ఆ పోరాటంలో పూర్తిగా అడ్రస్ లేని బిజెపి వాళ్ళు ఈరోజు రాజకీయ ప్రయోజనాల కోసం ఇది హిందూ ముస్లిం గొడవ అని చిత్రీకరించే కుట్ర చేస్తున్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేయలేరని గుర్తు చేస్తున్నాం. అందుకోసం నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో., ఈనాడు తెలంగాణని మాయమా టలతో వంచన చేస్తున్న పాలకవర్గాలకు, మతోన్మాదులకు తగిన బుద్ధి చెప్పాలని' ప్రజలకు విప్లస్ఫూర్తినిచ్చారు.



హాజరైన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు

అలాగే ఈ స్ఫూర్తితో భూ పోరాటాలు, కార్మిక పోరాటాలు, కూలి పోరాటాలు, ముమ్మరంగా నడపాలని కోరారు. ఆనాడు వెట్టిచాకిరి కోసం చేసిన పోరాటం మళ్ళీ ఈ రోజు అదే వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేయవలసిన రోజులు దాపురించాయని అన్నారు. ప్రత్యక్షంగా ఆనాడు వెట్టిచాకిరి విధానం ఉంటే ప్రస్తుతం అది ఆధునిక పద్ధతుల్లో వెట్టిచాకిరి జరుగుతుందని, అనేక రకాల దోపిడీ రూపంలో పన్నులు వసూలు చేసి ప్రజల వద్ద పైసలు లేకుండా కొనుగోలు శక్తిని క్షీణింప చేస్తున్నారని విమర్శించారు. అందుకని సాయుధ పోరాట స్ఫూర్తితో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మరిపించే పోరాటానికి ప్రజల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట రాములు, నూర్జహాన్, మల్యాల గోవర్దన్, జమ్మిశెట్టి, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు పెద్దసూరి, కొండగంగాధర్, అనిల్ ,విగ్నేష్, సుజాత, నన్నేసాబ్ అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ బీబీపాటిల్

సీఎం కేసీఆర్ కృషితో

బసవేశ్వర ఆశయాలకు గుర్తింపు

- విగ్రహావిష్కరణలో ఎంపీ బీబీపాటిల్

నవతెలంగాణ-మద్నూర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహాత్మా బసవేశ్వరుని ప్రత్యేకంగా గుర్తించి అధికారికంగా జయంతి వేడుకలు జరపడంతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మహాత్మా బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్టాపించడం ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మహాత్మా బసవేశ్వరుని ఆశయాలను ప్రత్యేకంగా గుర్తింపు తీసుకువచ్చారని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. ఆదివారం మద్నూర్ మండలంలోని కొడిచర్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన మహాత్మా బసవేశ్వర విగ్రహాన్ని ఎంపీ బీబీ పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మహాత్మా బసవేశ్వరుడు గొప్ప మహనీయుడు ఆయన కులమతాలకు అతీతంగా ప్రజల కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఇంత గొప్ప మహనీయుని పట్ల ఇప్పటివరకు ఎవరు గుర్తించని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహాత్మా బసవేశ్వరునికి ప్రత్యేకంగా గుర్తింపు తీసుకువస్తూ అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమం కోసం కులమతాలకతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారని అలాంటి ముఖ్యమంత్రి అధికారంలో ఉంటే రాష్ట్ర అభివృద్ధి ముందుకు సాగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆహ్వానితులుగా బిచ్కుంద మఠాధిపతి సోమయ్య అప్ప, కత్గావ్ మహారాజ్ మల్లికార్జున అప్ప వీరితో పాటు కౌలాస్ మహారాజ్ అలాగే మహారాష్ట్రలోని హనేగావ్ మహారాజ్, ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ సంతోష్ పటేల్ మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు.

విగ్రహ ప్రతిష్ఠాపన కోసం గ్రామ పెద్దలు జుబ్రి సుధాకర్ పటేల్ ప్రత్యేకంగా కృషి చేశారు. ఆయనకు తోడుగా గ్రామ పెద్దలు గ్రామస్తులు లింగాయత్ సమాజ్ పెద్దలు ఎంతో కృషి చేసినట్టు స్థానికులు తెలిపారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



నివాళి అర్పిస్తున్న మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/రామారెడ్డి/జుక్కల్/భిక్కనూర్

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ప్రభుత్వ పరంగా విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులతో పాటు జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ డి.రాజేశ్వర్, మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు రమేష్, నర్సయ్య, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలో పోసానిపేట్, రామారెడ్డి తో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కులదేవతలైన విశ్వకర్మ చిత్రపటాలకు పూలమాలు వేసి పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల విశ్వకర్మలు పాల్గొన్నారు.

జుక్కల్ : మండలంలోని పెద్ద ఎడ్గి గ్రామంలో జుక్కల్ మండల విశ్వకర్మ అధ్యక్షుడు హన్మండ్లు చారీ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామీ చిత్ర పఠానికి పూజలు నిర్వహించి గ్రామములో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దలు ఆశోక్ చారీ, సుభాష్ చారీ, కాశీ లక్ష్మన్, దత్తు, డాక్టర్ సుదాకర్ చారీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పెద్ద మల్లారెడ్డి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-భిక్కనూర్



సంజన, వైష్ణవి

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరూ మహిళా విభాగంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 21న వరంగల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఖేల్ ఇండియా ఉమెన్స్ విభాగంలో సంజన, వైష్ణవి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు అభినందించారు.

స్వీయ అస్తిత్వంతో అభివృద్ధి పథం

- రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన
- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ



జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపిస్తున్న స్పీకర్ పోచారం, ఎమ్మెల్యేలు, అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)/ నిజామాబాద్‌సిటీ

'1948, సెప్టెంబర్ 17న తెలంగాణలో రాచరిక పాలన నుండి ప్రజాస్వామ్య పరిపాలనా దశకు పరివర్తన చెందిన రోజు. సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు. 76 సంవత్సరాల స్వతంత్ర భారతంలో అరవై ఏండ్లు స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు దార్శనిక పాలనలో విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఉద్యోగ ఉపాధి కల్పన, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఇలా ఐటీ నుంచి అగ్రికల్చర్ వరకూ అన్ని రంగాలలో యావత్ భారతావనికే దిక్సూచిగా నిలిచిందని' స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

కామారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పట్టణ ప్రముఖులకు, రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి 10 ఏళ్లలోకి అడుగిడిన సందర్భాన్ని ఒక్కసారి తరిచి చూసుకుంటే ఎంతో గర్వంగా ఉంది. ఒకవైపు పరిశ్రమలు, మరోవైపు పర్యావరణం, ఒకవైపు పల్లె ప్రగతి, మరోవైపు పట్టణ ప్రగతి, ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం ఇలా అందరిని కడుపులో పెట్టుకుంటూ సబ్బండవర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది.

ఉమ్మడి రాష్ట్రంలో అప్పుడున్న తెలంగాణ ప్రాంతంలోని పది జిల్లాల్లో ఐదు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండగా ఈ తొమ్మిది ఏళ్లలో 26 మెడికల్ కాలేజీలను ఇప్పటికే ఏర్పాటు చేసుకున్నాం. 33 జిల్లాల్లో 33 మెడికల్ కాలేజీలు 33 నర్సింగ్ కాలేజీలు పెట్టాలన్న లక్ష్యంకు అతి చేరువలో ఉన్నాం. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలకు మెడికల్, నర్సింగ్ విద్యను అందుబాటులోకి తెచ్చామన్నారు.

జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటుతో లక్ష జనాభాకు అత్యధిక మెడికల్ సీట్లు 22 కలిగిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నేడు దేశానికి సరికొత్త దిశా దశను నిర్దేశించుకుంది. నేడు భారతదేశ తలసరి ఆదాయం కంటే తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం రెట్టింపు స్థాయిలో ఉన్నది. అలాగే తలసరి విద్యుత్తు వినియోగంలోనూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ధాన్యం కొనుగోళ్లలోనూ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నది. విద్య, వైద్యరంగాల్లోనూ ముందంజలో ఉన్నది.

దాదాపు ఇరవై ఏండ్ల క్రితం ఏర్పడ్డ ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల కంటే పదేండ్ల క్రితం ఏర్పడ్డ తెలంగాణ ఈ మూడు రాష్ట్రాలు సాధించిన దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువగా ప్రగతిపథాన దూసుకుపోతున్నది. సాటిలేని సంక్షేమం.. తిరుగులేని అభివృద్ధి రేటుతో ఎంతో ముందంజలో ఉన్నది. సమర్థ నాయకత్వం, సరైన దార్శనికత, సుస్థిరమైన పరిపాలనతో అన్ని రాష్ట్రాలతోనూ పోటీపడుతున్నది. స్వపరిపాలనలో అన్ని రంగాల్లోనూ పునర్నిర్మాణంపై దృష్టి సారించడం వల్ల బహుముఖంగా రాష్ట్రం పురోగమిస్తున్నది.

స్వరాష్ట్రంలో తెలంగాణ పౌరులు తలెత్తుకొని సగర్వంగా జీవించేలా చేసినా, అనితర సాధ్యమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని మూడేండ్లలోనే పూర్తిచేసి తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దినా, కరువు కోరల్లో చిక్కుకున్న తెలంగాణను దేశపు ధాన్యాగారంగా మార్చినా అది కేసీఆర్ నాయకత్వం వల్లనే సాధ్యమైందన్నారు. కామారెడ్డి జిల్లాలో చేపడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని, తెలంగాణ సమైక్యత దినోత్సవం సాక్షిగా జాతీయ సమైక్యత సమగ్రతను చాటేలా యావత్ భారతావనికే తెలంగాణను కామారెడ్డి జిల్లాను దిక్సూచిగా నిలపాలని కోరారు. ఆకటుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన ... జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలల చిన్నారులు దేశభక్తి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. ఈ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శోభ, ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు సురేందర్, హనుమత్ షిండే, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ శ్రీనివాసరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు మను చౌదరి, చంద్రమోహన్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో తెలంగాణ జాతీయ సమైక్యతా వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ డి.రాజేశ్వర్, మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ గ్రామ పంచాయతీలకు మంత్రి చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డులు బహూకరిం చారు. ఈ వేడుకలను పురస్కరించుకుని ఐడిఓసి వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.





నిజామాబాద్‌లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి.. కామారెడ్డిలో స్పీకర్ పోచారం

అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించకపోతే

ప్రభుత్వానికి పతనం తప్పదు

- ప్రభుత్వ విధానం మారి, సమ్మె విరమించే చర్యలు చేపట్టాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్



నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయకపోతే ప్రభుత్వం పతనం తప్పదని అంగన్‌వాడీ సమ్మెపై ప్రభుత్వం విధానం మారాలని సమస్యలను పరిష్కారం చేసి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆదివారం సందర్శించి మాట్లాడారు. అంగన్వాడీ సమ్మె పై ప్రభుత్వం స్పందించి, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిస్కారం కోసం చూసి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని, అంతే కానీ సమ్మెలో ఉన్న అంగన్వాడీలను భయబ్రాంతులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై సకల జనుల సమ్మె చేసి అన్ని పనులు బందు పెట్టి తెలంగాణ సాధించుకున్నామని, అప్పుడు అంగన్వాడీ సెంటర్లు బందు పెడితే రాని ఇబ్బందులు ఇప్పుడు మా సమస్యలు పరిష్కరించాలని న్యాయంగా సమ్మె నోటీస్ ఇచ్చి సెంటర్‌లు బందు పెడితే ఎందుకు ఇబ్బందులు అవుతుందో ప్రభుత్వం చెప్పాలని అన్నారు. అదే విధంగా ఈ రోజు అంగన్వాడీ ఉద్యోగులు రోడ్డు మీదకి రావడానికి కారణం ఈ ప్రభుత్వమేనని, విధానాలు మార్చుకోని మా న్యాయమైన డిమాండ్స్ పరిష్కరం చేయాలని అన్నారు. అంగన్వాడి ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, ప్రభుత్వం పెంచిన వయోపరిమితిని 60 సం, లకు కుదించాలని, రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ టీచర్స్ కు 10 లక్షలు, ఆయాలకు 5 లక్షలు, మట్టి ఖర్చులకు 50 వేలు ఇవ్వాలి, వేతనంలో సగం పెన్షన్‌గా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, స్వర్ణ, రాజ, సులోచన వాణి, జరీనా, సరిత, సునీత, శివ, రాజమ్మ, సుజాత, రాధికా, స్వప్న, విజయ, రేణుక, సందీప, గోదావరి సందీప స్రవంతి రాణి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో స్వచ్ఛ సర్వేక్షన్ 2.0

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



ర్యాలీ చేపట్టిన అధికారులు, సిబ్బంది

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2.0 నిర్వహించారు. ఈ స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా గాంధీచౌక్ ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ప్రజలందరూ స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగం కావాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని తడి పొడి చెత్తను వేరు చేసి ఉంచాలని మున్సిపల్ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలని సూచించారు. పట్టణ ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసులు, ఎల్లారెడ్డి సిఐ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ జీవన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
సోమవారం | సెప్టెంబర్ 18, 2023 | www.navatelangana.com

డబల్ బెడ్ రూమ్‌కి స్థలం చూపించాలని

మహిళ ఆత్మహత్యాయత్నం


అడ్డుకున్న అధికారి

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలో 25 సంవత్సరాల నుండి చిన్న ఉద్యోగం చేసుకుంటూ తన కూతురుతో జీవనం సాగిస్తున్నానని సర్పంచ్ ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ స్థలం ఇచ్చి మరల స్థలం తీసుకుంటున్నాడని ఓమహిళ అధికారుల సమక్షంలో పురుగుమందు డబ్బాతో వచ్చి ఆత్మహత్యకు యత్నించింది. వెంటనే అధికారులు స్పందించి పురుగు డబ్బాను లాక్కుని పడేయడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే అధికారులు స్పందించి సమస్య ఉంటే తెలపాలని ఇలా ప్రవర్తించడం సమంజసం కాదన్నారు. న్యాయం చేస్తావని హామీ ఇచ్చేదాకా కదలని భీష్మించి కూర్చుంది. వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని అధికారులు హామీనివ్వడంతో శాంతించింది.

ఎమ్మెల్యేను కలిసిన ఈస్ట్ బ్యాంక్ కాలనీ సభ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ మండలంలోని పాంగ్రా శివారులోని ఈస్ట్ బ్యాంక్ కాలనీ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ ను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి కి పలు సమస్యలు వివరించారు. అనంతరం బాజిరెడ్డి స్పందించి కాలనీ అభివృద్ధి పనుల కు కిచన్ షెడ్డు నిర్మాణపు పనుల కు 5 లక్షల రూపాయల ఇస్తానని హామీ ఇచ్చారు. కాలని అద్యక్షులు శ్రీకాంత్, సహాయక అద్యక్షులు మల్లెపూల నర్సింహా చారి, కాలనీ మాజీ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, మురళి, విజయ్, కోశాధికారి రాజయ్య, శ్రీనివాస్, దయాల్ సింగ్, 4 వ డివిజన్ అద్యక్షులు శ్రీకాంత్ చౌదరి తది తరులు పాల్గొన్నారు.

బిజెపి రూరల్ నాయకులకు అస్సాంలో ఘనంగా సన్మానం


మంత్రి మండలితో విందులో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

బిజెపి రూరల్ నాయకులకు అస్సాంలో ఘనంగా సన్మానించారని బీజేపీ రూరల్ నియోజవర్గ అభ్యర్థి దినేష్ కులచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం బిజెపి పార్టీ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్చార్జిగా వచ్చిన అస్సాం ఎమ్మెల్యే తరుణ్ గొగోయ్ ఇక్కడి రూరల్ నియోజకవర్గం నాయకులతో మంచి పరిచయం ఏర్పడిందని పేర్కొన్నారు. రూరల్ నాయకులు అస్సాం వెళ్లినట్లు తెలుసుకున్న తరుణ్ గొగోయ్ తమను ఆహ్వానించి వారి మంత్రి మండలితో భోజనం ఏర్పాటు చేసి వారి ముఖ్యమంత్రితో పరిచయం చేసి ఘనంగా సత్కరించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

జాతీయ పతాకం ఆవిష్కరణ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

తెలంగాణవిమోచన దినోత్సవ సందర్భంగా మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో బిజెపి మండలం అధ్యక్షులు వెంపల్లి శ్రీనివాస్ గౌడ్, గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్, జిల్లా కార్యవర్గ కొప్పు రాజేందర్, కిషన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు దినేష్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు కుంట శ్రీనివాస్ గడ్డం నరేందర్, ఉపాధ్యక్షులు దత్తు గౌడ్, మునిపల్లి సంతోష్, బూత్ అధ్యక్షులు సాగర్. బీజేవైఎం నాయకులు జక్కం కార్తిక్ పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ నిరసన


బతుకమ్మ ఆడుతూ నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా లోని ధర్నా చౌక్ లో నిర్వహించిన రిలే దీక్షలు ఆదివారం నాటికి 16 వ రోజు కొనసాగాయి. ఈ దీక్షలలో మహిళ ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ తమ నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్ష ప్రధాకార్యదర్శులు దిలీప్, కే.రాజు మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాంచందర్, భాస్కర్, సుశీల్ రిలే దీక్షలకు సంఘీభావం తెలిపారు.అలాగే ప్రముఖ సీనియర్ ఆర్టిస్టు కిషన్ నిరసనకారులకు మధ్యాహ్న భోజనం అందించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం కోశాధికారి ప్రసాద్, అంజయ్య, విజయ్, సురేందర్ ,అంబదాస్ రావు, భూపేందం, యూసుఫ్ అలీ, బాలరాజ్ , గంగామని స్వప్నరాణి, శివానంద పాల్గొన్నారు.

పండుగలు శాంతియుతంగా చేసుకోవాలి: ఏఎస్ఐ

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి ఉమ్మడి మండలంలో పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం శాంతి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. శాంతియుతంగా, ఆనందంగా పండగలు జరుపుకోవాలన్నారు. ఆందోళనకరమైన సంఘటనలు చోటుచేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డీజే లకు అనుమతి లేదని తెలిపారు. స్థానిక నాయకులు పాల్గొన్నార్చు

వంట వార్పుతో అంగన్వాడీల నిరసన


భోజనాలు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తమ డిమాండ్లు పరిష్కరించాలని, గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతుంది. మండల కేంద్రంలోని హాస కొత్తూర్ చౌరస్తా వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె ఆదివారంతో ఏడవ రోజుకు చేరుకుంది. అంగన్వాడి టీచర్లు సమ్మె శిబిరం వద్ద వంట వార్పుతో ప్రభుత్వానికి నిసన తలెఇపారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులు అందిస్తున్న సేవలను ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అంగన్వాడి ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతోపాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శిబిరం వద్దే సామూహిక భోజనాలు చేశారు. కార్యక్రమంలో యూనియన్ భీమ్ గల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు యమున, మండల అధ్యక్షురాలు మంజుల, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

కరిపె రవీందర్‌కు సన్మానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాదు జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గా ఎన్నుకున్న కరిపే రవీందర్(హెల్త్ డిపార్ట్మెంట్)ను మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. జిల్లాకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంజెఎస్ జిల్లా కన్వీనర్ నాగేశ్వర్ రావు సార్, కో కన్వీనర్ లు సంతోష్ సార్, రాజు సార్, బాగేంద్ర సార్, రమేష్ సార్, సాయినాథ్ సార్ సభ్యులు, సుమన్ మహారాజ్, మహిపాల్ మహారాజ్, అనిల్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

సెప్టెంబర్ 17 పురస్కరించుకొని తెలంగాణ సమైక్యత దినోత్సవం గ్రామగ్రామాలన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు , గ్రామపంచాయతీల్లో సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు. తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు.

- ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాల ఆవిష్కరణ

నవతెలంగాణ-విలేకరులు


కంఠేశ్వర్: పోలీసుల ఆధ్వర్యంలో...

కంఠేశ్వర్:తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పోలీసు అధికారులు, సిబ్బంది ఆదివారం నిర్వహించారు. సిపీ క్యాంప్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ వి. సత్యనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ కమీషనరేటు కార్యాలయంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ (లా అండ్ ఆర్డర్) ఎస్. జయరామ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో అదనపు డిసిపి (ఎ.ఆర్) బి. గిరిరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. డిఐజి క్యాంప్ కార్యాలయంలో జోన్-2 బాసర మేనేజర్ టి. రాజప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు.

రెంజల్:మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రజిని కిషోర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెంజల్ గ్రామపంచాయతీ ఆవరణలో మండల సర్పంచ్లఫోరం అధ్యక్షులు ఎమ్మెస్ రమేష్ కుమార్, ఎంపీపీ లోలపు రజిని కిషోర్, జడ్పిటిసి మేక విజయ సంతోష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రైమరీ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలలో శ్రమదానాన్ని నిర్వహించారు.


జక్రాన్‌పల్లి : అర్గుల్‌లో..

జక్రాన్‌పల్లి:గ్రామాలతోపాటు మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎంపీపీ కుంచాల విమల రాజు, తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ కలీం, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో బ్రహ్మానందం , ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు వనిత, వ్యవసాయ కార్యాలయంలో ఏవో దేవిక, అర్గుల్ సింగిల్ విండోలో చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని కేశవల్లి గ్రామంలో సర్పంచ్ మైదం మహేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

డిచ్‌పల్లి:డిచ్ పల్లి, ఇందల్ వాయి మండల కేంద్రలతో పాటు అన్ని గ్రామాలలో జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. అనంతరం స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహించారు.

నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ రూరల్ మండల కార్యాలయంలో ఎంపీపీ బానోత్ అనూష ప్రేమ్ నాయక్ జాతీయ జెండాను ఎగరవేశారు. గుండారం పిఎసిఎస్ చైర్మన్ శ్రీధర్, పాల్ద పిఏసిఎస్‌లో చైర్మన్ జితేందర్, ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయంలో రూరల్ ఎమ్మార్వో అనురోజ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ముప్కాల్:మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సామ పద్మ, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ భాస్కర చారి, తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వనజ రాణీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మోపాల్:మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎంపీపీ లతా కన్నీరం, తహసీల్దార్ ఆఫీస్ లో తాసిల్దార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. డిప్యూటీ తాసిల్దార్ మునిరుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు. మోపాల్ పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్ఐఎల్ రామ్, మోపాల్ సహకార సంఘంలో చైర్మన్ ఉమాపతిరావు, బోర్గం సహకార సంఘంలో డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ బోర్గం సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, బాడ్సి సహకార సంఘంలో చైర్మన్ నిమ్మల మోహన్ రెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు


రెంజల్‌లో..,

మాక్లూర్:మండలంలోని ప్రభుత్వ ప్రయివేట్ సంస్థలలో తెలంగాణ జాతీయ సమామైక్యతా దినోత్సవంసందర్భంగా జెండా ఎగురవేశారు.

కోటగిరి:తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రభాకర్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సందీప్, మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సునీత శీనివాసరావు జెండా ఎగరవేశారు.


బోధన్ : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ

బోధన్:బోధన్ మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుద్దె సావిత్రి జాతీయ పతాకం ఆవిష్కరించారు. పంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ పతాకం ఎగురవేశారు.

కమ్మర్‌పల్లి:మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ రమేష్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజశేఖర్, మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ఆంధ్రయ్య, సింగిల్ విండో, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద చైర్మన్, మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ జాతీయ జెండాను ఎగరవేశారు.


కమ్మర్‌పల్లిలో..


కోటగిరిలో..


ఆలూర్ సొసైటీలో..


ముప్కాల్‌లో..


నిజామాబాద్‌రూరల్‌లో..

విజయభేరికి తరలిన కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించిన విజయభేరీ సభకు నిజామాబాద్ జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

నవతెలంగాణ-విలేకరులు


విజయభేరికి బాల్కొండ నుండి తరలుతున్న నాయకులు

రెంజల్:తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ విజయభేరి మహాసభకు రెంజల్ మండలం సాటాపూర్ చౌరస్తా నుంచి వందలాది మంది కాంగ్రెస్ నాయకులు వాహనాలపై ఆదివారం తరలి వెళ్లినట్టు పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ తెలిపారు. సుమారు 150 మంది వెళ్లినట్లు చెప్పారు.

బాల్కొండ:బాల్కొండ మండల పరిధిలోని గ్రామాలనుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బయలుదేరి వెళ్లినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్ తెలిపారు.

మోపాల్ :మండలం కేంద్రం నుండి 250 వాహనాలకు పైబడి నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరినట్టు బున్నే రవి, మాజీ ఎంపీపీ యాదగిరి తెలిపారు. వాహనాలకు నగేష్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేష్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా తరలివెళ్లారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాకు మద్దతు తెలిపి వచ్చే సార్వత్రిక ఎలక్షన్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, ఆమె రుణం తీర్చుకోవాలని తెలిపారు. మోపాల్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూన్నె రవి మాట్లాడుతూ మోపాల్ మండల కేంద్రం నుండి దాదాపుగా 50 వాహనాలకు పైబడి స్వచ్ఛందంగా వచ్చారని తెలిపారు.

కమ్మర్‌పల్లి:కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పలు వాహనాల్లో విజయ భేరీ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సుంకేట రవి మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా టిపిసిసి ఆధ్వర్యంలో విజయభేరి సభ జరుగుతుందన్నారు. తెలంగాణ దశ దిశను మార్చే కాంగ్రెస్ గ్యారంటీల ఆవిష్కరణకు ఈ సభ సాక్షిగా నిలుస్తుందన్నారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఈ వేదికపై ప్రకటిస్తారని తెలిపారు. వెళ్ళిన వారిలో పార్టీ నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, సుంకేట శ్రీనివాస్, ఉట్నూర్ ప్రదీప్, వేములవాడ జగదీష్, సాయికుమార్, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

డిచ్‌పల్లి :నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్సీ, నిజమాబాద్ రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి ఆధ్వర్యంలో 250 కార్లతో విజయభేరి సభకు కార్యకర్తలు నాయకులు, అభిమానులు తరలి వెళ్లారు. ఇందల్ వాయి మండల కేంద్రం నుండి అందరు కలిసి బయల్దేరి వెళ్లారు. విజయభేరి విజయవంతం చేయడానికి మాజీ ఎమ్మెల్సీలు డాక్టర్ భూపతి రెడ్డి, అరికెల నర్సారెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నాగేష్ రెడ్డి తో పాటు సీనియర్ నాయకులు, పార్టీ మండల అధ్యక్షులు విస్తృతంగా ప్రచారం చేసి భారీ జనసమీకరణ చేయడంలో సఫలీకృతం అయ్యారు.

బోధన్:విజయభేరి మహాసభకు బోధన్, సాలూర మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు వాహనాలలో తరలివెళ్లారు. ఈ సభకు వెళ్లిన వారిలో సాలూర మండల సీనియర్ నాయకులు అల్లే రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతు పటేల్, బుద్దె లక్ష్మణ్, ఫతేపూర్ గౌస్, మైదాపు రాజు ,రమేష్, రాహుల్ లక్ష్మణ్ , ముట్టెన్ గంగారం, భాస్కర్ తదితరులు ఉన్నారు.

నిజామాబాద్ రూరల్:హైదరాబాదులోని కాంగ్రెస్ విజయ బేరికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే హాజరు కానున్నారని కాంగ్రెస్ పార్టీ రూరల్ నియోజవర్గ ఆశావహులలో ఒకరైన అభ్యర్థి భూపతి రెడ్డి తెలిపారు. రూరల్ నియోజకవర్గం ఈ సభకు 250 వాహనాల్లో వెళ్తున్నట్టు తెలిపారు. ప్రజలు కూడా రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడతారని అన్నారు. ఈ సభతో రాష్ట్ర రాజకీయాలలో కీలక మలుపు, మార్పు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని తెలిపారు. టీపీసీసీ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి మాట్లాడుతూ...నిజామాబాద్ రూరల్ మండలం, పలు మండలాల నుంచి 250 వాహనాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లినట్టు చెప్పారు. తెలంగాణలో కేసీఆర్ మాయమాటలకు రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినందుకు ప్రజలు పాశ్చాత్తాప పడుతూ ఈసారి ఎన్నికలలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిపించి తెలంగాణ ప్రజలు సోనియాగాంధీకి బహుమానంగా ఇవ్వబోతున్నారని అన్నారు.

కోటగిరి:ఉమ్మడి కోటగిరి మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ పుప్పాల శంకర్ బాన్సువాడ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అనంతరం నిర్వహిస్తున్న మొదటి భారీ బహిరంగ సభ కావటంతో ఆయన పోతంగల్ మండలం నుండి 500 మంది కార్యకర్తలతో 50 తూఫాన్‌లలో భారీ ర్యాలీగా హైదరాబాద్ బయలు దేరారు. కాగా కోటగిరి మండలం నుండి సైతం భారీగా కాంగ్రెస్ శ్రేణులు విజయభేరికి తరలివెళ్లారు. సభకు వెళ్లినవారిలో డీసీసీ డెలిగేట్ హన్మంతు, బాన్సువాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రాజు, సోషల్ మీడియా కన్వీనర్ అభిషేక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మన్సూర్, సీనియర్ నాయకులు ఉన్నారు.


రెంజల్ మండలంనుంచి..


బోధన్: సాలూర మండలంలంనుంచి వెళ్తున్న నాయకులు


డిచ్‌పల్లి : ఇందల్‌వాయినుండి వెళ్తున్న నాయకులు


నిజామాబాద్ రూరల్‌నుంచి..


కమ్మర్‌పల్లి నుంచి...


కోటగిరి నుంచి..


మోపాల్ మండలంనుండి...

కళ్యాణ మండపానికి భూమి పూజ

నవతెలంగాణ-రాజంపేట్



మండలంలోని శివాయిపల్లి గ్రామంలో ఆదివారం ముదిరాజ్ సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు కామారెడ్డి బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ కాటేపల్లి వెంకటరమణ రెడ్డి ముదిరాజ్ కళ్యాణ మండపానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు,మండల అధ్యక్షులు దేవి రెడ్డి గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిట్ల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా అధ్యక్ష చిన్న స్వామి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు భక్కి సంధ్య, ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ సిద్దరాం లు తదితరులు పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్ ఫార్మర్ బిగింపు

నవతెలంగాణ-మాచారెడ్డి



మాచారెడ్డి మండలంలోని లక్ష్మీ రావులపల్లి లో కరెంటు లోవోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ అదనంగా ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆదివారం నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను బిగించారు. ఈ సందర్భంగా లో ఓల్టేజ్ సమస్యను తీర్చినందుకు ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు జెడ్పిటిసి మినుకురి రామ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కేసీఆర్ పాలనలో సమగ్రాభివృద్ధి

- జాతీయ సమైక్యత దినోత్సవాల్లో పలువురు ప్రజాప్రతినిధులు
- కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

సీఎం కేసీఆర్‌పాలనలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని, కులమతాలకతీతంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తుందని పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు తెలిపారు. జాతీయ సమైక్యత దినోత్సవంలో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా జాతీయ జెండా ఎగురవేశారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే జాజాల సురేందర్ జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలు అన్ని మతాలు చాలా సంతోషంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అధిములం సతీష్, ఏఎంసీ చైర్మన్ కాశీ నారాయణ ,సొసైటీ చైర్మన్ నర్సింలు, బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద: తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో అధికారులు పాలకులు జాతీయ జెండా ఎగరవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ కృష్ణ, తహసిల్ కార్యాలయంలో తాహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అశోక్ పటేల్, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు వెంకటరావు దేశాయ్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ నాగనాథ్ పటేల్, జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.



ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే..



గాంధారిలో



దోమకొండలో



జుక్కల్‌లో



పిట్లంలో

మాచారెడ్డి: మండలం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మండల వైస్ ఎంపీపీ జీడిపల్లి నరసింహారెడ్డి పతాకావిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో బాలకృష్ణ మండలానికి చెందిన వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

దోమకొండ :తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకోని దోమకొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కానుగంటి శారద ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆదివారం ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి తీగల తిర్మల్ గౌడ్, ఎంపీడీఓ చిన్న రెడ్డి , ఎంపిఓ తిరుపతి రెడ్డి, వైస్ ఎంపిపి పుట్ట బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్: జాతీయ సమైక్యత దినోత్స వం పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల వద్ద ప్రభుత్వ కార్యాల వద్ద ప్రజాప్రతినిధులు, సర్పంచులు అధికారులు జెండాను ఆవిష్కరించారు. 17 సెప్టెంబర్ పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ లింగంపేట్ కార్యాలయంలో గరీబున్నీసా బేగం జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్‌స్టేషన్‌లో ఆవిష్కరించారు.

గాంధారి : గాంధారి మండలంలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాధా బాలరాం, జడ్పీటీసీ శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం రావు , గాంధారి సర్పంచ్ సంజీవ్ యాదవ్ , గాంధారి సొసైటీ చైర్మన్ సాయికుమార్ , ఎంపీడీఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి:మండలంలో జాతీయ సమైక్య దినోత్సవాన్ని నిర్వహించి జెండా ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సుధాకర్, జెండా ఆవిష్కరించారు.

పిట్లం:మండల కేంద్రంలో జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో, మార్కెట్ కమిటీ ఆవరణలో జెండా ఆవిష్కరించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరుల త్యాగాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమాల్లో ఆయా కార్యాలయాల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

జుక్కల్: జుక్కల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపిపి సుర్నార్ యశోదా చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి ఎస్.యశోదా మాట్లాడుతూ నిజాం పరిపాలన నుండి విముక్తి పొందిన రోజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బి.రాములు, మాజీ ఎంపిపి శట్కార్ బస్వంత్ రావ్, మాజీ మార్కెట్ చైర్మేన్ సాయాగౌడ్, బీఆర్ఎస్ సీనీయర్ నాయకులు నీలుపటేల్, విజయ్ పటేల్, విండో డైరెక్టర్లు తదితరులు పాల్గోన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రభూత్వ కార్యాలయాల పైన, జీపీలలో జాతీయ జెండాలను ఎగురవేసారు.

కేసీఆర్ హయాంలో

- అభివృద్ధి బాటలో సహకార సంఘాలు
- నూతన భవన సముదాయం, దుకాణ సముదాయాలను
- ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ హయంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నారని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి అందిస్తున్నారని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే తెలిపారు. డోంగ్లి సింగిల్ విండో నూతన భవనం దుకాణ సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల నిధులతో నిర్మించిన వాటిని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి మండల ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డోంగ్లి సింగిల్ విండో చైర్మన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ రామ్ పటేల్, వైస్ చైర్మన్ విజయ్ పటేల్, మద్నూర్ మండల ఎంపీపీ వాగుమారే లక్ష్మీబాయి, వైస్ ఎంపీపీ జైపాల్ రెడ్డి, డోంగ్లి సర్పంచ్ మహాదేవి, జుక్కల్ నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో గల సింగిల్ విండోల చైర్మన్లు, ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు ఇరు మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శశాంక్ పాటిల్ బస్వీ పటేల్ సింగిల్ విండో డైరెక్టర్లు స్థానిక తహసీల్దార్ డోంగ్లి సింగిల్ విండో కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-పిట్లం

ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొనడంతో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై విజయ్ కొండ కథనం మేరకు మండలంలోని చిన్న కొడప్ గల్ గ్రామానికి చెందిన ఎల్లారపు హనుమంత్ రెడ్డి (66) తన బైక్ పై మండల కేంద్రం నుండి స్వగ్రామమైన చిన్న కొడప్ గల్ వెళ్తుండగా సర్వీస్ రోడ్డులో తనకు ఎదురుగా వస్తున్న అదే గ్రామానికి చెందిన సంజీవ్ బైక్ అతివేగంగా , జాగ్రత్తగా నడిపి హనుమంత్ రెడ్డి బైక్ కు బలంగా ఢీకొట్టుకున్నాయి. దీంతో హనుమంత్‌రెడ్డి తలకు బలమైన గాయాలు కాగా హుటాహుటిన పిట్లం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు మృతుడి మేన బావమరిది ఒంటరి సురత్ వంత్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా మృతుడికి కొడుకు ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలిపారు.

ఆస్తులు అడగట్లేదు.. డిమాండ్లు పరిష్కరించండి

- కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

నవతెలంగాణ-జుక్కల్

తాము ఆస్తులేమీ అడగడం లేదని, తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో వారు చేపట్టిన సమ్మె ఆదివారంతో ఏడవ రోజుకు చేరింది. ఇన్ని రోజులుగా సమ్మె చేపట్టినా కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ తర్వాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.



నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

మండలంలోని 52 అంగన్‌వాడీల టీచర్‌లు, ఆయాలు నిరవధిక సమ్మె 7వ రోజుకు చేరుకుంది. సమ్మె చేపట్టి వారం రోజులుగా వివిధ రూపాలలో ఆందోళనలు చేపడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని మండిపడ్డారు. బిచ్కుందలోని ఎమ్మెలే ఇంటి ముట్టడి చేపట్టి కలిసి వినతి పత్రం అందించామని, కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న వారు శిబిరాలను సందర్శించి మద్దతు ప్రకటించారని, అయినా డిమాండ్ల పరిష్కరించే దిశగా అడుగులు వేయడం లేదని విమర్శించారు. తమ డిమాడలు సాధించే వరకూ సమ్మె బాట వీడబోమని స్పష్టంచేశారు.

ఫార్మాడీలో జుక్కల్ విద్యార్థికి డాక్టరేట్



పట్టా అందుకుంటున్న వికాస్

నవతెలంగాణ-జుక్కల్

జుక్కల్ మండల కేంద్రానికి చెందిన వీరబత్తిన వికాస్‌కు ఫార్మాడీ లో గౌరవ డాక్టరేట్ పొందారు. శనివారం హైదరాబాద్‌లో పుల్లారెడ్డి ఫార్మసీ కాలేజిలో ఆరేళ్ల పాటు కోర్సు చదవటంతో ఇటివలే కోర్సు పూర్తి చేసి ఫార్మ్ డీ లో పీ హెచ్ డి పట్టా పుల్లారెడ్డి యూనవర్సిటి డీన్ అందించారు. అనంతరం విద్యార్థి వికాస్ పేరంట్స్ సత్యనారాయణ మాట్లాడుతు వికాస్ చిన్న నాటి నుండి వైద్య రంగంలో చదువాలని అసక్తిగా ఉండేదని , తనకిష్టమైన రంగంలో చదవాలని ముఖ్యంగా తల్లి ప్రోత్సహించిందని అన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో ఆదివారం విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ సమైఖ్య సంఘం ఆధ్వర్యంలో కాళిక మాత ఆలయం వద్దకు విశ్వకర్మ చిత్రపటానికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య సంఘం అధ్యక్షుడు వడ్ల సిద్దిరాములు, ప్రధాన కార్యదర్శి అవుసుల భైరవ ప్రసాద్, సంఘం సభ్యులు పాల్గొన్నారు అలాగే మండలంలోని జువ్వాడి, పోతాంగల్, సంగెం, తదితర గ్రామంలో విశ్వకర్మ జయంతిని విశ్వకర్మ సంఘల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

కామారెడ్డి(తాడ్వాయి): విశ్వకర్మ జయంతి సందర్భంగా కామారెడ్డి కలెక్టరేట్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.



గాంధారిలో నివాళి



తాడ్వాయిలో బైక్ ర్యాలీ

కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ శోభ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎల్లారెడ్డి శాసనసభ్యుడు సురేందర్, జిల్లా అదనపు కలెక్టర్లు మను చౌదరి, చంద్రమోహన్, జిల్లా టిఎన్జీఎస్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జిల్లా బీసీ సంఘాల ప్రతినిధులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తాడ్వాయి: తాడ్వాయి మండలంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్టు మండల అధ్యక్షులు దేమీ కమ్మరి రాజు తెలిపారు. సుమారు 2000 మంది సభ్యులతో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తాడ్వాయి గ్రామ సర్పంచ్ బండారి సంజీవులు, సింగిల్ విండో చైర్మన్ కపిల్ రెడ్డి, తాడ్వాయి మండల ఎస్సై ఆంజనేయులు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వడ్ల దివాకర్, కోశాధికారి కమ్మరి రాజు, జిల్లా సహాయక కార్యదర్శి కాసాల నాగభూషణం తదితరులు పాలొల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అందించిన పోలీసులు

నవతెలంగాణ-జుక్కల్

మండల కేంద్రానికి చెందిన జీ. నవీన్ కూమార్ ఏప్రిల్ 4వ తేదీనా తన మోబైల్ ఫోన్‌ను మండల కేంద్రంలోని మహదేవ్ మందిరం వద్ద పోగోట్టుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సిఈఐఆర్ యాప్ ద్వారా ట్రేస్ చేసి దానీ ద్వారా ఫోన్‌ను రికవరీ చేశారు. ఆదివారం జుక్కల్ పీఎస్‌కు నవీన్ ను పిలిపించి ఎస్సై సత్యనారాయణ పోలీసులు ఫోన్‌ను తిరిగి బాధితుడికి అందజేశారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్రీ భగలాముఖి అమ్మవారి పీఠం ఆధ్వర్యంలో ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా నిర్వాహకులు క్రాంతి పటేల్ మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించడం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.



మట్టి ప్రతిమలు అందజేత

లక్ష మందితో శాంతియుత ర్యాలీ

- ప్రతి ఇంటి నుంచి ముదిరాజ్‌లు తరలిరావాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ముదిరాజులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని రాజ్యాంగబద్ధంగా రావాల్సిన ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసిందని ముదిరాజ్ నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ తో పాటు అన్ని పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా ఈ నెల 25న కామారెడ్డిలో లక్ష మందితో శాంతియుత ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు.ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఎల్లారెడ్డి మండల ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 25 న చలో కామారెడ్డి కార్యక్రమంలో భాగంగా ముదిరాజ్ కులస్తులందరూ వేల సంఖ్యలో , ప్రతి గ్రామం నుంచి ముదిరాజులు తరలిరావాలని తీర్మానం చేశారు . ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ ఇకనైనా ముదిరాజులు ఆలోచించాలని అందరూ సంఘటితమై ముదిరాజుల జాతిని కాపాడుకోవాల్సిన సమయం వచ్చిందని ముదురాజులందరూ వేలాదిగా కామారెడ్డికి తరలిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడుములు సత్యం ముదిరాజ్, బైండ్ల పోచన్న ముదిరాజ్, ఎగుల నర్సింహులు ముదిరాజ్, ప్యాలల రాములు ముదిరాజ్,సంతోష్ ముదిరాజ్, సాయిరాం ముదిరాజ్, బాలయ్య ముదిరాజ్, ఎల్లయ్య ముదిరాజ్ ఎల్లారెడ్డి మండల ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశమైన ముదిరాజ్‌కులస్తులు

రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-బిచ్కుంద/తాడ్వాయి

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి నాయకులు రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల అధ్యక్షులు కిష్టారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అనంతరం బీజేపీ కార్యాలయంలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షులు శెట్టిపల్లి విష్ణు, లక్ష్మణ్ చారి, రమేష్, శ్రీకాంత్, గణపతి, గోపాల్ చారి, హనుమాన్లు, గౌస్, మేకల రమేష్, అంజయ్య పాల్గొన్నారు.

తాడ్వాయి : మోడీ జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేపట్టారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యర్యమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణ తార , జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి బాపురెడ్డి , స్టేట్ కౌన్సిల్ మెంబర్ రవీందర్ రావు, మండల అధ్యక్షుడు వెంకట్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు హెూటల్ శీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సభకు తరలిన నాయకులు



గాంధారి నుంచి తరలుతున్న నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి మహాసభకు ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఏఐసీసీ కమ్యూనికేషన్ వాయిస్ చైర్మన్ మరియు టీపీసీసీ ఉప అధ్యక్షులు మదన్ మోహన్ ఆదేశాల మేరకు లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టూరిస్ట్ సర్వీస్‌లో ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున కార్యకర్తలను తరలించారు.

గాంధారి: హైదరాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ సభకు పార్టీ అధ్యక్షుడు మోహన్ నాయక్ ,ఎంపిటీసి లు తూర్పు రాజు,కామెల్లి బాల్ రాజ్, పార్టీ సీనియర్ నాయకుడులైని రమేశ్, యం డి మదార్,బద్దం వెంకట్ రెడ్డి, అంగోత్ గణేశ్, దేవి సింగ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పెద్దఎత్తున తరలివెళ్లారు.

తెలంగాణ విద్రోహ దినం

నవతెలంగాణ-లింగంపేట్

సెప్టెంబర్ 17 తెలంగాణకు విద్రోహ దినమని సిపిఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఆదివారం లింగంపేట్ మండలం మోతె గ్రామం లో ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టు గెరిల్లా పోరాటం ఉన్నత దశకు చేరిన సందర్భంలో తెలంగాణాలో ఫ్యూడల్ నిజాం రజాకార్లు ఓటమి దశలో వున్న పరిస్థితిలో జమీందార్లు పల్లెలను విడిచి పట్టణాలకు పారిపోయిన నేపథ్యంలో, నిజాం ప్రభువుతో రాజీ చేసుకొని నెహ్రూ, పటేల్ సైన్యం తెలంగాణాపై మిలిటరీ యాక్షన్ జరిపిందని తెలిపారు. నిజాం 3 రోజులలో లొంగిపోయి ఒప్పందం చేసుకుని, నజరానాలు, రాజ్ ప్రముఖ బిరుదు అందుకున్నాడ న్నారు. అనంతరం పటేల్ సైన్యం తెలంగాణలో కమ్యూనిస్టులను వేటాడిందన్నారు. 3000 మంది గెరిల్లా పోరాట యోధులనూ, కష్టజీవులనూ పొట్టన పెట్టుకుందని, లక్షలాది ప్రజలను దారుణ హింసలకు గురి చేసిందని తెలిపారు. కమ్యూనిస్టులు పంచిన లక్షలాది ఎకరాల భూమిని తిరిగి భూస్వాములకు ఇచ్చే కార్యక్రమం చేశారని, పారిపోయిన ఫ్యూడల్ జమీందార్లను తిరిగి పల్లెలలోకి తీసుకు వచ్చిందని అన్నారు. ప్రజలు సాధించుకున్న విజయాలను, స్వేచ్ఛను ధ్వంసం చేసిందన్నారు. మొత్తంగా చూస్తే ఇది పరాజయ ముఖంలో వున్న నిజాం ప్రభువును రక్షించడం, తెలంగాణాలో కమ్యూనిస్టు పట్టును ధ్వంసం చేయడం, ప్రజల పోరాటాన్ని, కమ్యూనిస్ట్ సాయుధ పోరాటాన్ని నెత్తురు టేరుల్లో ముంచారని అందుకే అందుకే సెప్టెంబర్ 17 తెలంగాణా సాయుధ పోరాటానికి, ప్రజల విజయాలకు విద్రోహం జరిగిన రోజు అని అన్నారు. కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు పి బాలరాజ్, జి పరమేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సురేష్, జిల్లా కార్యదర్శి అనిల్ తదితరులు మాట్లాడారు.

డిమాండ్ల సాధనకు ఐక్యంగా పోరాడుదాం

నవతెలంగాణ-మద్నూర్

మున్నూరు కాపుల డిమాండ్ల సాధనకు ఐక్యంగా పోరాడుదామని నాయకులు అన్నారు. మద్నూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం నాయకులు ఆదివారం నాడు సంఘ భవనంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కార్యక్రమంలో మద్నూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ బండి వార్ విజయ్, ప్రధాన కార్యదర్శి ఎస్ హనుమాన్లు, ఉపాధ్యక్షులు కర్ల సాయిలు అనుము వార్ హనుమాన్లు, కోశాధికారి చందర్ కమిటీ సభ్యులు పాల్గొనగా ముఖ్యఅతిథిగా మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు ఎస్ గంగారం పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడి

- ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు
- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని పురాణీపేట్ గ్రామంలో పిచ్చికుక్క దాడి చేయడంతో పత్రి గంగు అనే మహిళ కుడి చేయికి తీవ్ర గాయాలయ్యాయి.మరో మహిళకు సైతం గాయాలయ్యాయి.పత్రి గంగు ఆదివారం ఇంటి ముందు ఆడుకుంటున్న తన మనవడిపై పిచ్చికుక్క దాడికి ప్రయత్నించగా అక్కడే ఉన్న ఆమె దానిని వారించడంతో ఆమెపై దాడి చేయగా కుడి చేతికి తీవ్ర గాయం కావడంతో భీమ్‌గల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. కానీ ఇక్కడ సిబ్బంది ఎవ్వరు లేరు 9 గంటలకు వస్తారని సమాధానం ఇవ్వడంతో మళ్లీ 9 గంటలకు ఆసుపత్రికి రాగా రెండు ఇంజక్షన్లు ఇచ్చి నిజామాబాద్ వెళ్లాలని సూచించారు. దీంతో ప్రైవేట్ వాహనంలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినట్లు బాధితురాలి భర్త పత్రి శంకర్ తెలిపారు.

మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పట్వారి గోపికృష్ణ అధ్యక్షతన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ హాజరై కాలనీ వాసులకు 100 గట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈరవర్తి రాజశేఖర్ మాట్లాడుతూ పర్యావరణ రక్షణకోసం మట్టితో తయారు చేసిన వినాయకులను పూజించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు ముందుండాలని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ, ప్రాజెక్ట్ చైర్మన్ స్పాన్సర్ రాస ఆనంద్, ఖాందేష్ శ్రీనివాస్, ఖందేశ్ సంగీత, రోటరి సభ్యులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలంటూ మోకాళ్లపై నిరసన



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

తమను రెగ్యులరైజ్ చేయాలని అంగన్వాడి టీచర్లు ఆదివారం మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు. ఎంపీడీవో కార్యాలయం ముందు అంగన్వాడి టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మె ఆదివారం ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కనీస వేతనం 26వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమకు పెన్షన్ వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తమకు గ్రాట్యుటీ చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల నాయకులు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మారు మహిపాల్‌కు రూ.30 వేలు, జుంగల పెద్ద ముత్తెన్నకు రూ.65 వేలు, పుల్లారి పెద్ద గంగాధర్‌కు రూ.75 వేలు, మెరుగు రాధిక కు రూ.68వేలు, దొబ్బల చిన్న గంగు కిషన్‌కు రూ.67 వేలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం, ఎంపీటీసీ జక్కని మధు సూధన్, పీఏసీఎస్ అధక్షులు బర్మ చిన్న నర్సయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని అమీర్ నగర్ గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం అందజేశారు. యన్. ప్రశాంత్ కు రూ.35వేలు, నడిపి మల్లయ్యకు రూ.45వేలు, పుప్పాల నడిపి గంగారాంకు రూ. 45వేల ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయం చెక్కులు బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగం గంగారెడ్డి, సర్పంచ్ పుప్పాల గంగాధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాలవత్ ప్రకాష్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కొలిప్యాక్‌లో శ్రీ మహాలక్ష్మి దేవి పండుగ

- పోత లింగన్న విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

మండలంలోని కొలి ప్యాక్ గ్రామంలో శ్రీ మహాలక్ష్మి దేవి పండుగ ఆదివారం నిర్వహించారు. అనంతరం పోత లింగన్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోత లింగన్న విగ్రహం ఊరేగింపు కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విడిసి సభ్యులు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆత్మకూరు బాలయ్య, బాజిరెడ్డి గోవన్న, సోషల్ మీడియా వారియర్ అజయ్, కార్యకర్తలు సంజీవ్ రావ్ పాల్గొన్నారు.

మహనీయులకు నివాళ్లు

నవతెలంగాణ-రెంజల్



నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

మండల కేంద్రంలో ఆదివారం సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, ఆర్ఎస్ఎస్ ప్రచార విభాగ్ వెంకట శివ కుమారులు మహనీయుల విగ్రహాలకు పూల మాలలు వేశారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం, అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ తల్లి విగ్రహం, చాకలి ఐలమ్మ విగ్రహం, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వసతి గృహంలో అల్పాహారం పరిశీలన

నవతెలంగాణ-ఏర్గట్ల

ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, కోఆప్షన్ సభ్యుడు అస్రాఫ్ ఆదివారం పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా.. అని విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ... అల్పాహారం నాణ్యతగా లేదని,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.

అనాథ చిన్నారులకు అన్నదానం

నవతెలంగాణ - ముప్కాల్

ముప్కాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్ అమ్మ (జ్ఞాపకార్థం) ద్వితీయ వర్థంతిని పురస్కరించుకుని ఆదివారం కిసాన్ నగర్ గ్రామంలో గల నచికేత ఆశ్రమంలోని అనాథ చిన్నారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు ముస్కు రాజేశ్వర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్, సెక్రటరీ కట్ట మహేష్, ట్రెజరర్ జక్కుల రాము, శంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవంగా ప్రకటించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రభుత్వం వెంటనే సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలని శివసేన రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీహరి పన్నంవార్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా శివసేన పార్టీ అధ్వర్యంలో జాతీయ పతాక అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ నిజాం రజాకార్ల దౌర్జన్యాల నుండి ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 1948 సెప్టెంబర్ 17న నిజాం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రంను విముక్తి చేశారు. అందువల్ల తెలంగాణ ప్రభుత్వము సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవాని రెడ్డీ, మారుతి గుప్త, డాక్టర్ రవీందర్, రాజ్ కుమార్, నవీన్ చారి, మహేష్ యాదవ్, వినోద్ , శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ఆర్మూర్‌లో..

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని సిద్దుల గుట్ట దగ్గర గల విశ్వబ్రాహ్మణ సంఘంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. అధ్యక్షులు భాను ప్రకాష్ చారి, కావేరి నర్సయ్య, తిరుపతి, ఓం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. మామిడిపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వివా డివిజన్ ఆధ్వర్యంలో పెర్కిట్ బ్రహ్మం గారి గుడిలో విశ్వకర్మ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గద్దె గంగాధర్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి నటరాజ్ గౌరవాధ్యక్షులు కత్రాజీ ముత్తెన్న, జిల్లా ప్రధానకార్యదర్శి రాజారామ్, రాష్ట్ర బాధ్యులు కత్రాజీ రాజన్న పాల్గొన్నారు.

నిజామాబాద్: మండలంలోని విశ్వబ్రాహ్మణులు సిరికొండ మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా విశ్వకర్మల విగ్రహాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శ్రీ రాజరపు నరేష్,సంఘ సభ్యులు అక్కునూరి లక్ష్మీకాంత్, సనుగుల రమేష్, పరికిపండ్ల గంగాదాసు, శ్రీనివాస్, చారి, పద్మశాలి యువకులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: మండలకేంద్రంలోని విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో సంఘ అధ్యక్షులు రాజారాం నరేష్ మాట్లాడుతూ... సృష్టికి మూలం విశ్వకర్మ అని అన్నారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ శ్రీనివాస్, వడ్ల నారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో విశ్వకర్మ, పెరియార్ రామస్వామి జయంతి ఉత్సావాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్య వాస్తు శిల్పకళాకారుల, హస్తా కళాకారుల పితామహుడు, స్వీయ ఆత్మగౌరవ సిద్ధాంత కర్త, భారతదేశంలో రాజకీయ సంఘసంస్కర్త , ఏ అంశాన్ని గుడ్డిగా నమ్మకూడదని నిజ నిజాలు తెలుసుకొని దాన్ని నమ్మడమో తిరస్కరించడం నేర్చుకోవాలని చెప్పిన మహనీయులని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లకు పునాది వేసినటువంటి పితామహుడు పెరియార్ రామస్వామి అన్నారు. కార్యక్రమంలో సూర్య ప్రకాష్, శివకుమార్, అనిల్ , ఆదర్శ్, అనిల్ కుమార్, నంద తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

- పట్టణ సిఐ నరహరి

నవతెలంగాణ-కంఠేశ్వర్



ముప్కాల్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ

గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని నగర సీఐ నరహరి నిజామాబాద్ పట్టణ ప్రజలకు సూచించారు. వినాయక మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి పొందాలని అన్నారు. నిజామాబాద్ పట్టణ వినాయక మండప నిర్వహకులకు ఇప్పటికే అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఆదివారం నిర్వహించిన పాత్రికేయులు సమావేశంలో సూచనలు పలు చేశారు. గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించే ప్రతి గణేష్ మండలి వారు విధిగా పోలీస్ శాఖ నుండి ముందుగా ఆన్ లైన్ లో లింక్ https://policeportal.tspolice.gov.in/index.htm ద్వారా దరఖాస్తు చేసి అనుమతి తీసుకోవాలని తెలిపారు. విగ్రహం ఎత్తు, విగ్రహాన్ని ప్రతిష్టించే తేది, నిమజ్జనం తేది, మండలి ప్రెసిడెంట్, వైస్ ప్రసిడెంట్‌ల వివరాలు దరఖాస్తులో సమర్పించాలన్నారు. ప్రధాన రహదారులు, కాలిబాటల పైన విగ్రహాలను ప్రతిష్టించొద్దన్నారు. వాహనదారులకు, ప్రజలకు, ట్రాఫిక్ కు ఎలాంటి అడ్డంకులు కలిగించవద్దని తెలిపారు. గణేష్ మండపాలలో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ శాఖ ద్వారా అనుమతులు తీసుకోవాలని అన్నారు. భక్తుల వాహనాల పార్కింగ్‌కోసం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మండపాల వద్ద వాలంటీర్లను నియమించి వారు భక్తులను క్రమబద్ధీకరించే విధంగా చూసుకోవాలని తెలిపారు. గణేష్ మండపం దగ్గర మత్తు పదార్థములు సేవించడం, జూదం ఆడటం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదని అన్నారు. అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. మండపంలో రాత్రి సమయంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. స్పీకర్లను తక్కువ సౌండ్‌తో రాత్రి 10 గంటల వరకు మా త్రమే వినియోగించాలని, లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్ట మ్స్ వినియోగించరాదని తెలిపారు. పాఠశాల, కళాశాల, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రభుత్వ, ప్రై వేటు కార్యాలయాలకు, ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలిగే విధంగా ఉండరాదని అన్నారు. రాత్రి సమయంలో తనిఖీ చేయడానికి, పెట్రోలింగ్ కు వచ్చే పోలీస్ అధికారులతో మండపాల వద్ద ఉండే వాలంటీర్లు అడిగిన సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసులతో సహకరించాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బంది ఏర్పడినా, ఏదైనా విషయం, సమాచారం ఉన్నా డయల్ 100 ద్వారా లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా, నిబంధనలు అతిక్రమించినా వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో నాలుగో పట్టణ ఎస్సై సంజీవ, మూడవ పట్టణ ఎస్సై ప్రవీణ్, రెండవ పట్టణ ఎస్సై అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.



బాల్కొండ: మాట్లాడుతున్న ఏఎస్ఐ

బాల్కొండ: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆదివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై శంకర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతమైన వాతావరణంలో జరుపుకోవడంతో పాటు మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. వినాయకుని మండపాల వద్ద విద్యుత్ అనుమతికోసం డిడి కట్టి విద్యుత్ సరఫరా తీసుకోవాలని, వాటితోపాటు నాణ్యమైన విద్యుత్ పరికరాలు ఉపయోగించాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. వినాయక మండపాల వద్ద టపాకాయలు లాంటి పేలుడు పదార్థాలు పెట్టుకోవద్దని, వినాయకుని విగ్రహాల కొరకు ఫిట్నెస్ ఉన్న వాహనాలు ఉపయోగించాలని సూచించారు. వినాయక మండపాల వద్ద పేకాట ఆడకుండా, మత్తు పదార్థములు సేవించకుండా నిర్వాహకులు జాగ్రత్తగా చుడాలని అన్నారు. గణేష్ నిమజ్జనం ఊరేగింపులో ఎవరు కూడా కర్రలు, తల్వార్లు, కత్తులు ఇతర మారణాయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. మండపం వద్ద ఇసుక బస్తాలను, నీటి బకెట్లను అగ్ని నిరోధకముగా ఉంచాలని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలకు స్టేషన్ హౌజ్ ఆఫీసర్ అనుమతి తప్పనిసరిగా తీసుకొని రాత్రి 10 గంటల వరకు ముగించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిప్పెర అశోక్, మర్కస్ కమిటీ అధ్యక్షుడు షాహీద్, బజరంగ్ దల్ నాయకుడు కత్రాజి నరేందర్,స్థానిక ప్రజాప్రతినిధులు ,మైనారిటీ నాయకులు ,యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ముప్కాల్ : ప్రతి పండుగనూ ప్రశాంతత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ భాస్కరా చారి అన్నారు.మండలంలోని గణేష్ మండపల నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ పండుగలను పురస్కరించుకుని నిర్వాహకులు శాంతియుతంగా ఉండాలని, ఎటువంటి అవాంతరాలు వచ్చిన పోలీసులకు ఎప్పటికప్పుడు పూర్తి సమాచారం అందించాలని తెలిపాలి. వినాయక విగ్రహాల ప్రతిష్టకు ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవాలని సూచించారు. నిర్వాహకులు ఒకరినొకరు సహకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబు హయాంలో అన్నిరంగాల్లో అభివృద్ధి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

చంద్రబాబు నాయుడు హయాంలోనే విద్య, పరిపాలన సౌలభ్యం, ఐటి సైబరబాద్ డెవలప్ చేయడం, అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని అధ్యక్షులు దేగం యాద గౌడ్ అన్నారు. నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అభిమానులు, మేధావులు మద్దతు తెలిపి తనకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, అనుబంధ సంఘ అధ్యక్షులు బొబ్బ నరసింహ, షేక్ ఫెరోస్, కల్లేద గంగాధర్, అర్బన్ సీనియర్ నాయకులు శంకర్ ముదిరాజ్, అతిక్, షేక్ కలీం, మహమ్మద్ సోహెబ్, ఇమ్రాన్ చోష్, తదితరులు పాల్గొన్నారు..

అండగా నేనుంట

- రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల మారుతి నగర్ చెందిన ట్రస్మా అధ్యక్షుడు జయసింహ గౌడ్ తండ్రి సేపూర్ నర్సాగౌడ్ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ వారి నివాసానికి చేరుకుని ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో వీరితోపాటు ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆకుల తిరుమల్ తదితరులు ఉన్నారు.

ఎస్‌డీఎఫ్ ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ



ప్రొసీడింగ్‌కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

రూ.20 క్షల రూపాయల విలువగల ఎస్డిఎఫ్ ప్రొసీడింగ్ కాపీలను తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ చేతుల మీదుగా సర్పంచ్, వీడిసి సభ్యులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం ఈకార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ మండలం పాల్డ గ్రామంలో పెద్దవాగుపై కల్వర్టు వంతెన నిర్మాణంకోసం రూ.20 లక్షల ఎస్‌డీఎఫ్ అందజేశారు. పాల్దా గ్రామస్తులు రవాణా సౌకర్యం కోసం, వర్షాకాలం రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే తమ స్పెషల్ డెవలప్మెంట్ నిధులనుండి 20 లక్షల రూపాయలు కేటాయిస్తూ ప్రొసీడింగ్ ఆర్డర్స్ పత్రాలను పాల్దా గ్రామ కమిటీ సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నవీన్, ఎంపిటిసి నరేష్, పార్టీ నాయకులు, నరసారెడ్డి, ప్రభాకర్, పవన్, మాధవ రెడ్డి, నరసారావు పల్ద వీడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

పాంగ్రా లో విష్లావత్ సుధాకర్ (పాంగ్ర మాజీ సర్పంచ్ బీమ్ సింగ్ నాయక్ అల్లుడు) నూతన గృహప్రవేశానికి టీఎస్‌ఆర్టిసి చైర్మన్, రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా యువ నాయకులు ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్, నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, పాంగ్రా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి చారి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ భవన్ ఎదుట జాతీయ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్



జెండా ఎగురవేసిన నాయకులు

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్ నందు జాతీయ జెండా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా నిజాం రజకార్లు అప్పటి హైదరాబాద్ రాష్ట్రాన్ని తమ చేతిలో ఉంచుకొని ప్రజలను చిత్రహింసలకు గురి చేశారని అన్నారు. ప్రజల స్వేచ్ఛను కాలరాస్తూ వారిని ఎదిరించిన వారిని శిక్షలు విధిస్తూ నిజాం రజాకార్లు ప్రజలను దోచుకునే వారని తెలిపారు. ఆ సందర్భంలో ప్రజలు తిరుగుబాటు చేశారని, కానీ నిజం సర్కారు వారిపై తూటాలు కాల్చారని ఆయన అన్నారు. 1947 సెప్టెంబర్ 7న జవహర్లాల్ నెహ్రూ మొదటిసారి నిజాం రజార్ల ఆకృత్యాలపె పార్లమెంట్లో ప్రకటన చేశారని, తద్వారా ప్రజల పోరాటం, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో హైదరాబాదులో నిర్వహించిన పోలీస్ యాక్షన్ ద్వారా తెలంగాణకు విముక్తి దొరికిందని ఆయన అన్నారు. కానీ ఇప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిజాం రజకార్ల మాదిరిగానే నిరంకుశ పాలనకు తెరలేపిందని, అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, డి సి సి డెలిగేట్ అంతా రెడ్డి విజయపాల్ రెడ్డి ,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ సాయిలు,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుభాష్ జాదవ్, కేశ రాజు, నరేంద్ర సింగ్, యెండల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ ల్లో ప్రవేశ పెట్టాలి. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో పెట్టాలని. నిజామాబాద్ జిల్లా ఎంఆర్పిఎస్ అధ్వర్యంలో 4వ రోజున దీక్ష శిబిరంలో మాదిగ ఎంప్లాయ్ పెడరేషన్ ఎంఈపీ విభాగం, సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు:. మారుతి మాదిగ, ఎంఈఎఫ్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్. మాట్లాడుతూ.. బీజేపీప్రభుత్వం గతంలో అధికారంలో కి వస్తే 100రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ ల్లో ప్రవేశ పెడుతమని మాట ఇచ్చిందన్నారు. హైదరాబాద్ కు వచ్చిన బీజేపీ చీఫ్ హెూం శాఖ మంత్రి అమిత్ షా వర్గీకరణ బిల్లు పైన క్లారిటీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సమావేశాల్లో తీర్మానం చేసి. కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ వెంటనే అఖిల పక్షంతో అలాగే ఎంపీలతో పార్లమెంట్‌లో మాట్లాడాలని కోరారు. 18నుండి 22వరకు జరగబోయే ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఢిల్లీ లో నిర్వహించే దీక్షల్లో మాదిగ మేదావులు, ఉద్యోగులు. లాయర్లు. జర్నలిస్టు లు. కళాకారులు. సమక్షంలో ధర్నా నిర్వహించటం జరుగుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వ పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పెట్టకుంటే. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ శిబిరంలో శనిగరపు మురళీకృష్ణ మాదిగ, నిజామాబాద్ జిల్లా ఇంచార్జి, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులురొడ్డ ప్రవీణ్ మాదిగ, మాదిగ మహిళా సమాఖ్య నాయకురాలు యమున, పద్మ పాల్గొన్నారు.

హసకొత్తూర్ లో స్వచ్ఛభారత్ కార్యక్రమం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హస కొత్తూర్ గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ ఆధ్వర్యంలో గ్రామంలోని విధులను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలందరిపై ఉందన్నారు. చెత్తాచెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా గ్రామ పంచాయతీ ద్వారా అందించిన చెత్తబుట్టలోనే నిల్వ చేసుకోవాలని సూచించారు. చెత్త సేకరణ కోసం పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు. చెత్తను మురికి కాలువలో వేయడం ద్వారా దోమలు వృద్ధి చెంది ప్రజలు విషజ్వరాల బారిన పడే ఆస్కారం ఉంటుందన్నారు. స్వచ్ఛ గ్రామంగా నిలిపేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వసంత్ నాయక్, మెడపు రమేష్, నాగేశ్వర్, కుందేటి శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణపేటలో స్వచ్ఛతాహి సేవా పక్షోత్సవాలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని నారాయణపేట గ్రామంలో స్వచ్ఛతాహి సేవా పక్షోత్సవాలు నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ రెండు వరకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం జాతీయ సమైక్య దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీలో జాతీయ జెండా వేసినట్టు తెలియజేశారు. అనంతరం గ్రామంలోని రోడ్లను శ్రమదానంలో భాగంగా శుభ్రం చేశామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-బాల్కొండ

ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోనీ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణిచేశారు. అనంతరం కిసాన్ నగర్ నచ్చికేత ఆవాస విద్యమందిరంలో పిల్లలకు పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంబటి నవీన్, ప్రధానకార్యదర్శి నక్కల గణేష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తోట చిన్నయ్య, మండల అధ్యక్షుడు ఆరెపల్లి నర్సయ్య, బీజేపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్ లో గడప గడపకు బిఆర్ఎస్

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండలంలోని బషీరాబాద్ లో ఆదివారం భారత్ రాష్ట్ర సమితి నాయకులు గ్రామంలో గడప గడపకు బిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్ నంబర్ 135 పరిధిలోని ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం ప్రచారం చేశారు. తొమ్మిది సంవత్సరాల కాలంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలు, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులపై ఓటర్లకు అవగాహన కల్పించారు. అనంతరం మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంత్రిగా ప్రశాంత్ రెడ్డి అయ్యేలా ఆశీర్వదించాలని వేడుకుంటూ స్థానిక పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సక్కారం అశోక్, ఉపసర్పంచ్ విక్రమ్, ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బి.మహేష్, నాయకులు పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ ప్రచారం

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లి, నల్లూరు, రెంజర్ల, వెంచిర్యాల, నాగంపేట్ గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారంలో సీఎం కేసీఆర్ రాష్టానికి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. నియోజకవర్గానికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

పంచాయతీలకు ఉత్తమ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డు

- అందజేసిన మంత్రి


వర్ని: అవార్డు అందుకుంటున్న సర్పంచ్


బాల్కొండ: అవార్డు అందుకుంటూ..


ముప్కాల్ : వేంపల్లి సర్పంచ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగానిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఇందల్ వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి ఉత్తమ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డు-2023 ను ఆదివారం ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సర్పంచ్ జీ నరేష్‌కు అందజేశారు. గ్రామానికి అవార్డు రావడం ఎంతో గర్వకారణమని సర్పంచ్ జీ నరేష్ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోల్ల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త పులి సాగర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : (స్వచ్ సర్వేక్షన్ గ్రామీణ్)-2023 లో జిల్లా స్థాయిలో ఆలూర్ గ్రామ పంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీ ఎన్నికైనందున కలెక్టర్ కార్యాలయంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ తో అవార్డు తీసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య, జడ్పీటీసీ మెట్టు సంతోష్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మూలాకిడి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్కొండ: స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డ్స్ - 2023లో భాగంగా జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జిల్లాస్థాయిలో మూడు విభాగాల్లో 15 పంచాయతీలను ఉత్తమ పురస్కారం చేశారు. బాల్కొండ గ్రామపంచాయతీకి స్వచ్ఛ సర్వేక్షన్ పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రామపంచాయతీ పాలకవర్గం కలెక్టర్ కార్యాలయంలో అందుకున్నారు. బాల్కొండ పంచాయతీ పాలక వర్గంతో పాటు మండల అధికారులను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో బాల్కొండ గ్రామ సర్పంచ్ భూస సునీత, ఉపసర్పంచ్ షేక్ వహాబ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు ఉన్నారు.

వర్ని(చందూర్): మండలంలోని లక్ష్మపూర్, చందూర్ గ్రామాలకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డులను నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ,రూరల్, అర్బన్ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు,ఆడిషనల్ కలెక్టర్ చిత్ర మిశ్రా, డీఆర్‌డీఏ పీడీచందర్‌నాయక్, డీపీఓ జయసుధ చేతుల మీదుగా అందజేశారు. సర్పంచులు బొడ్డోల్ల సత్యనారాయణ, కర్లం సాయరెడ్డి పంచాయతీ కార్యదర్శులు సాయిలు, నరేందర్ నాయక్‌కు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య రాంరెడ్డి, ఎంపీడీవో నీలావతి, ఎంపీవో తారాచంద్, లక్ష్మాపూర్ గ్రామ ఉపా సర్పంచ్ కోటగిరి అశ్విని సాయిలు, వార్డ్ సభ్యులు గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని దూపల్లి గ్రామం ఉత్తమ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణంలో భాగంగా ఎంపిక కాగా జిల్లా మంత్రి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ శనిగరం సాయిరెడ్డి అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కే సాయిలు, ఎంపీడీవో శంకర్, ఎంపీ ఓ గౌస్ ఉద్దీన్, గ్రామ కార్యదర్శి సిహెచ్ సాయి పాల్గొన్నారు.

ముప్కాల్: స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డ్స్ -2023' లో భాగంగా జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మండలంలోని వేంపల్లి గ్రామ పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డ్స్ -2023కు ఎంపికైన విషయం తెలిసిందే. వేంపల్లి గ్రామపంచాయతీ పాలక వర్గంతోపాటు మండల అధికారులకు సైతం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్క మల్లు బాయి, ఉప సర్పంచ్ జక్క గంగాధర్, ఎంపీడీవో దామోదర్, ఎంపీవో భరత్ చంద్ర, పంచాయతీ సెక్రటరీ రాజ్యలక్ష్మి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వారాంతపు సంత ఏర్పాటు చేయడం అభినందనీయం

- సౌకర్యాలు కల్పిస్తాం
- సర్పంచ్ పత్తి మమతా ఆనంద్


మాట్లాడుతున్నసర్పంచ్ పత్తి మమత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎన్నో ఏళ్లుగా గ్రామంలో వారాంతపు సంత లేకపోవడంతో గ్రామస్తులు కూరగాయలకు ఎన్నో వ్యయ ప్రయాసలతో జిల్లా కేంద్రం, మండల కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం ఉండేదని పలుమార్లు గ్రామస్తులు వారాంతపు సంత విషయమై దృష్టికి తేవడంతో ప్రతి ఆదివారం వారాంతపు సంత ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ పత్తి మమతా ఆనంద్ హర్షం వ్యక్తం చేస్తు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కమిటీతో వారాంతపు సంత విషయమై కూరగాయల మార్కెట్ గ్రామంలో నెలకొల్పితే గ్రామస్తులకు ఎన్నో రకాలుగా ఇబ్బందులు తప్పుతాయని వివరించారు. దీంతో విడీసి సభ్యుల అంగీకరించి వారాంతపు సంతను గ్రామ శివారులోని నిజాంసాగర్ కెనాల్ కట్ట క్రీడాప్రాంగణం వద్ద ఏర్పాటుచేయాలని తీర్మానం చేసి ఏర్పాట్లు చేశారు. సంతకు వచ్చే వ్యాపారస్తులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పనకు పాలకవర్గం గ్రామాభివృద్ధి కమిటీతో కలిసి కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. గ్రామస్తులు, చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ఈ సంతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బర్దిపూర్ సహకార సొసైటీ చైర్మన్ కొసరాజు రామకృష్ణ, నరసింహరావు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ తలారి సాయన్న ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజేష్, క్యాషియర్ గొల్లపల్లి సత్యనారాయణ, వైస్ చైర్మన్ సర్వరాజు, సభ్యులు పాల్గొన్నారు.

తపస్విలో అన్నదానం

నవతెలంగాణ-ఆర్మూర్


అన్నదానంలో పాల్గొన్న విద్యార్థులు

మైనార్టీ సెల్ నిర్మల్ జిల్లా నాయకులు ఎండి అజారుద్దీన్ పుత్రిక జెరూష జన్మదినం సందర్భంగా ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి గల తపస్వి స్కూల్ నందు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బిఎస్పి బాల్కొండ నియోజకవర్గం నాయకులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా మైనారిటీ సెల్ నాయకులు, జెరూష సారమ్మ, భూలక్ష్మి, జోయల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ - ముప్కాల్

ముప్కాల్ విశ్వ బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రాజేందర్, సెక్రటరీ తాడూరి గంగాధర్, సభ్యులు నవీన్ చారి, కుశలుడు, జె.గంగాధర్, మహేష్, ఓజా గంగాధర్, బద్రి, అశోక్ తదితరులు పాల్గొన్నారు..

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని వెల్మల్ గ్రామంలో పలువురికి మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం బీఆర్ఎస్ నాయకులు వైస్ ఎంపిపి గొజ్జి దేవేందర్, సర్పంచ్ మచ్చర్ల సాయమ్మ గంగారాంతో కలసి అందజేశారు. నీరడి బబాయ్‌కి రూ.7వేలు, సగ్గం అభిలాష్‌కు రూ. 11500, రజితకు రూ. 17వేలు, కొలి దీక్షిత్‌కు రూ.18వేలు, పి. భూమన్నకు రూ. 14500, బి.విజయ రూ. 15500, మంతెన హారిక రూ.13వేల విలువైన చెక్కులు ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తల్వేద రాము, నాయకులు పెద్ద గంగారాం, మాజీ ఎంపీటీసీ గదారి శ్రీదర్, వార్డు సభ్యుడు నరహరి,శంకర్, జీవన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చేసిన అభివృద్ధికే మా మద్దతు

- విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల ఏకగ్రీవ తీర్మానం


తీర్మానం కాపీనీ అందజేస్తున్న సంఘం సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్ పల్లి విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు మంత్రి ప్రశాంత్ రెడ్డికి తమ మద్దతు తెలియజేశారు. ఆదివారం 53 కుటుంబాలు ఉన్న విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించారు. బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రివ వేముల ప్రశాంత్ రెడ్డికి మద్దతు తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామంలో మంత్రి చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో ప్రశాంత్ రెడ్డికి తమ సంఘ సభ్యుల సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారు. గత రెండు పర్యాయాలు కూడా ప్రశాంత్ రెడ్డికే మద్దతు ఇచ్చామని, ఈసారి కూడా ఆయనకే తమ మద్దతని అన్నారు. మద్దతు లేఖను బిఆర్ఎస్ శాఖ అధ్యక్షులు అరెల్లీ నవీన్ గౌడ్, సర్పంచ్ మారు శంకర్, సింగిల్ విండో చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమ్ముల రాజేందర్ సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బట్టు అశోక్, ఏసాల ముత్తన్న, గోపిడి రాజేశ్వర్, రాజేశ్వర్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నైజాం మెడలు వంచి
తెలంగాణను దేశంలో విలీనం చేసింది కమ్యూనిస్టులే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నైజాం మెడలు వంచి ఆనాటి తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసింది సిపిఐ పోరాటం వల్లనే అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి సుధాకర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరుగుతున్న సిపిఐ బహిరంగ సభకు నిజామాబాద్ జిల్లా నుండి సిపిఐ కార్యకర్తలు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి నాందిపలికింది ఎర్ర జెండానేనని, నాడు నిజాం రాజుకు వ్యతిరేకంగా, దొరలు, దేశముఖ్‌లు, రజాకార్ల మూకలను తరిమికొట్టి రాచరిక వ్యవస్థను అంతమొందించి, తెలంగాణను విశాల భారతంలో విలీనం చేసి స్వేచ్ఛాయుత తెలంగాణను నిర్మించింది కమ్యూనిస్టులేనని అన్నారు. దొరలు, దేశముఖ్లు, రజాకారుల మూకల దోపిడీ, దౌర్జన్యాలకు, దాడులకు ఎదురొడ్డి తమ ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ ప్రజలకు రక్షణగా నిలిచింది కమ్యూనిస్టులేనని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, అణగారిన వర్గాల కోసం ముఖ్యంగా రైతాంగ సమస్యలకోసం, రజాకారుల రాజకీయ పాలనను అంత మొందించడంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు. 1947 సెప్టెంబర్ 11న అమరవీరులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దుం మోహియుద్దీన్ పిలుపుతో మహెూద్యమం ప్రారంభం అయ్యిందన్నారు. వారి నాయకత్వంలో సాగిన సాయుధ పోరాటం

వందల ఏండ్ల చరిత్ర ఉన్న నిజాం రాజును గద్దె దింపిందని, నిజాం స్వాదీనంలో ఉన్న తెలంగాణా భూ భాగాన్ని భారతదేశంలో అంతర్భాగం చేసిందన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయన్నారు. స్వరాష్ట్రంలోనూ గత పాలకుల మాదిరిగానే నియంతృత్వ పాలన ప్రజలు చవిచూస్తున్నారని, దొరల పెత్తనం అంతం కోసం నాడు జరిగిన వీరోచిత పోరాటం, అమరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రజావ్యతిరేక పాలకులపై తిరగబడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడా బిజెపికి లేదని, ఈ పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకోవడం, ఉత్సవాలకు సిద్ధం కావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా నేడు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో బహిరంగ ఏర్పాటుచేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ కార్యదర్శి వై.ఓమయ్య, సిపిఐ నాయకులు బి.రఘురాం ,సురేష్, గంగాధర్, ఆలీ ఇమ్రాన్, రాధా కుమార్ ,వంశీ ,శ్రీను పాల్గొన్నారు.

విమోచనం కాదు.. ముమ్మాటికి విద్రోహమే

నవతెలంగాణ-ఆర్మూర్

సెప్టెంబర్ 17 విలీనం కాదు.. విమోచనమో కాదు.. ఇది ముమ్మాటికీ విద్రోహమే ప్రజా పంధా రాష్ట్ర నాయకులు వి ప్రభాకర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని కుమార్ నారాయణ భవన్ లో ఆదివారం సిపిఐ ఎంఎల్ ప్రజా పంధా డివిజన్ కార్యాలయంలో సెప్టెంబర్ 17 విలినం కాదు...విమోచనమో. ..కాదు తెలంగాణాకు ముమ్మాటికి విద్రోహమే అని సెమినర్ నిర్వహిచారు. ఈ సెమినర్ కి ప్రజా పంధా సబ్ డివిజన్ కార్యదర్శి బి కిషన్ అధ్యక్షత వహించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అమరులేన వీరులకు నిముషాలు మౌనం పటిచి నివాళ్ల అర్పిచారు . ఈ సందర్బంగా ప్రభాకర్, డివిజన్ కార్యదర్శి బి. దేవారం మాట్లాడుతూ ఆనాటి కమ్యూనిస్టు పార్టీ త్యాగం, అచంచల పోరాట పటిమ, ప్రజలు.. ఫ్యూడల్ దోపిడీ, పీడనల నుండి విముక్తి పొంది ప్రాణాలను ఫణంగా పెట్టి పార్టీ చూపిన బాటలో పోరాడి ఫ్యూడల్, వెట్టి నుండి 3 వేల గ్రామాలు విముక్తం అయ్యాయని, 10 లక్షల ఎకరాల భూమిని దొరలు, భూస్వాములు, జమీందార్ల నుండి లాక్కొని భూమిలేని పేదలకు పంచారని తలెఇఆపరు. దేశం నడిబొడ్డున కమ్యూనిస్టు రాజ్యం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పడొద్దని భారత పాలకులు, నిజాం రాజు, జమీందార్లు, భారత సైన్యం మూకుమ్మడిగా ఆనాడు తెలంగాణ పల్లెలపై మూకదాడి జరిపిందన్నారు. దొరలు, భూస్వాముల నుండి లాక్కొన్న భూములను తిరిగి పేదల నుండి గుంజుకున్నారని తెలిపారు.

1948 సెప్టెంబర్ 17ను ప్రస్తుత బీజెపి 'విమోచనా దినం' అనడానికి ఒకే ఒక్క కారణం.. ఈ ప్రాంతం ముస్లిం పాలన నుండి విడిపడడం.

ఒక ప్రాంతం మరో ప్రాంతంలో కలువడానికి కొన్ని షరతులుంటాయని, అవేవీ లేవు కాబట్టి సెప్టెంబర్ 17 వీలీనము కానే కాదని అన్నారు. పీడనల నుండి, అరాచకత్వం నుండి ప్రజలు బయటపడితే విముక్తో, విమోచనమో అనొచ్చు. కానీ అదీ జరుగలేదన్నారు. కాబట్టి 17 సెప్టెంబర్ అటు విలీనమూ కాదు.. ఇటు విమోచనమూ కాదు.. అందుకే 17 సెప్టెంబర్ 1948 వ రోజు అనెది ముమ్మాటికీ 'విద్రోహ దినమే' అని వారు అన్నారు. కార్యక్రమంలో, డివిజన్ నాయకులు ఎం. ముత్తెన్న ,సబ్ డివిజన్ నాయకులు ఠాకూర్ ,శేఖర్, రాజన్న గంగన్న, నరేందర్ , దుర్గా ప్రసాద్, పద్మ ,సునీత, పిడియస్యు నాయకులు అనిల్ మమత ,విజయ్, నితీష్ ప్రవీణ్ పీవైల్ మనొజ్, విజయ్,అప్జాజల్ , ఇప్టు నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలు మేలు

నవతెలంగాణ-కంఠేశ్వర్


మట్టిగణపతులు పంచుతున్నమంత్రి, ఎమ్మెల్యేలు

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు ఎంతో మేలు చేస్తాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ తరపున ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా తదితరులకు మట్టి గణపతులు అందజేశారు. పీవోపీ వినాయకులు, రసాయన రంగులతో కూడిన వినాయక ప్రతిమలతో పర్యవరణానికి ఎంతో చేటు కలుగుతుందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కార్యదర్శి ప్రశాంత్, తహశీల్దార్ వేణుగోపాల్, శ్రీనివాస్ రావు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహకారం తో నిజామాబాద్ జిల్లా లోని యువజన సంఘాలకు ఎమ్మెల్యే గణేష్ బిగాల మట్టి వినాయక ప్రతిమలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించాలనే సదుద్దేశం తో మట్టి ప్రతిమ లను పంపిణీ ని శ్రీకారం చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామ్ కిషన్ రావు, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సూదం రవి చందర్, సిర్ప రాజు, సత్య ప్రకాశ్, పంచరెడ్డి సూరి, జాగృతి జిల్లా అధ్యక్షులు అవంతి రావు పాల్గొన్నారు.

గురుకులంలో గ్రంథాలయ భవనానికి భూమి పూజ

నవతెలంగాణ-ఎడపల్లి

అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు చేపట్టి బడుగు బలహీన వర్గాలు, నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నామని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బాలచంద్ర అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో 15 లక్షల వ్యయంతో నిర్మించిన సైన్స్ లాబ్ ను ఆయన ప్రారంభించారు. గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో బాలిక విద్యకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందని అన్నారు. బాలికలు చిన్నతనం నుండి సమాజంలో వస్తున్న మార్పులను గమనించి అందుకు అనుగుణంగా తమ జీవితాలను మార్చుకోవాలని సూచించారు. భయాన్ని వీడి నిర్భయంగా ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుహాసిని రెడ్డి, యాజమాన్య కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తూ...

సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినమే

సిపిఐఎంఎల్ ప్రజాపంథా

నవతెలంగాణ-నిజామాబాద్

ముమ్మాటికీ సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినమే, తెలంగాణ విమోచన దినం కాదు అని సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ అన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని పార్టీకార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కమ్యూనిస్టు, గెరిల్లా పోరాటం ఉన్నత దశకు చేరిన సందర్భంలో తెలంగాణాలో ఫ్యూడల్, నిజాం ,రజాకార్లు ఓటమి దశలో వున్న పరిస్థితిలో జమీందార్లు పల్లెలను విడిచి పట్టణాలకు పారిపోయిన నేపథ్యంలో, నిజాం ప్రభువుతో రాజీ చేసుకొని నెహ్రూ, పటేల్ సైన్యం తెలంగాణాపై మిలిటరీ యాక్షన్ జరిపిందని తెలిపారు. నిజాం ప్రభువు మూడు రోజులలో లొంగిపోయి ఒప్పందం చేసుకుని, నజరానాలు, రాజ్ ప్రముఖ్ బిరుదును అందుకున్నాడన్నారు. పటేల్ సైన్యం తెలంగాణాలో కమ్యూనిస్టులను వేటాడిందన్నారు. 3వేల మంది గెరిల్లా పోరాట యోధులనూ, కష్టజీవులనూ పొట్టన పెట్టుకుందని తెలిపారు. లక్షలాది ప్రజలను దారుణ హింసలకు గురి చేసిందని, కమ్యునిస్టులు పంచిన లక్షలాది ఎకరాల భూమిని తిరిగి భూస్వాములకు ఇచ్చే కార్యక్రమం తీసుకుందన్నారు. పారిపోయిన ఫ్యూడల్ జమీందార్లను తిరిగి పల్లెలలోకి తీసుకు వచ్చిందని, ప్రజలు సాధించుకున్న విజయాలను, స్వేచ్ఛను ధ్వంసం చేసిందన్నారు. నిజాం ప్రభువును రక్షించడం, తెలంగాణాలో కమ్యూనిస్టు పట్టును ధ్వంసం చేయడం, ప్రజల పోరాటాన్ని, కమ్యూనిస్టుల సాయుధ పోరాటాన్ని నెత్తురు టేరుల్లో ముంచడం అని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాటానికి, ప్రజల విజయాలకు విద్రోహం జరిగిన రోజు ముమ్మాటికీ అది నిజాం, పటేల్, నెహ్రూ సైన్యం కూడబలుక్కుని విద్రోహం జరిపిన రోజుని అన్నారు. సదస్సులో డివిజన్ నాయకులు సాయిరెడ్డి, మండల నాయకులు ఈ. రమేష్, పండరి,నాగయ్య, నగేష్,నరేష్,శ్రీధర్, గంగాధర్, లింగం, గంగవ్వ, రాజేష్, సాయిరెడ్డి, గంగాధర్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ టీచర్ల సమ్మెకు మాజీ ఎంఎల్‌సి అరికెల, నాగేష్ రెడ్డి సంఘీభావం


సంఘాభావం తెలుపుతున్నఅరికెల నర్సారెడ్డి

నవతెలంగాణ-మోపాల్

మ ండల కేం ద్రంలో అంగన్వాడీ టీచర్లు ఏడు రోజుల నుండి తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్నారు వారికి ఆదివారం మాజీ ఎమ్మెల్సీ అరికెలా నర్సారెడ్డి సంఘీ భావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కష్టం వెలకట్టలేనిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటిస్తూ 26 వేల రూపాయల వేతనం అందించే విధంగా చూస్తామని అన్నారు. అలాగే పింఛన్ సదుపాయం కూడా కలిగించే విధంగా తమ పార్టీ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు రాజ్యలక్ష్మి రజిత మాట్లాడుతూ కేసీఆర్ తమ పట్టించుకోవడంలేదని శ్రమకు తగ్గ ఫలితం లేకున్నా సరే ఇన్ని రోజులు కష్టపడ్డామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ బాధను అర్థం చేసుకోవాలని కోరారు.

వికలాంగుల అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

వికలాంగుల అభివృద్ధికి కృషి చేయాలని వికలాంగుల నాయకుడు సుంకరి శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రానికి చెందిన సుంకరి శ్రీనివాస్ ఇన్చార్జి ఎంపీడీవో బ్రహ్మానందంను ఆదివారం కలిసి వికలాంగుల సమస్యలను వివరించారు. వికలాంగులకు పెన్షన్లు, ఉపాధి కల్పించాలని కోరారు. అనంతరం ఎంపీడీవోను శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు. కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ

పోరాట వారసులు కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) నాయకులు మోతీరాం నాయక్

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించారు. సభను ఉద్దేశించి మోతి రామ్ నాయక్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం



మాట్లాడుతున్న మోతీరాం నాయక్

సాగిన పోరాటంలో కమ్యూనిస్టులు అగ్రస్థానంలో ఉండి నాలుగువేల మంది ప్రాణాలు అర్పించి నటువంటి చరిత్ర కమ్యూనిస్టులకే ఉందని అన్నారు. ఈరోజు బిజెపి టిఆర్ఎస్ వంటి వాళ్లు అలాంటి పోరాటంలో ఎటువంటి సంబంధం లేని వాళ్ళు ఒకడు విమోచన అని ఇంకొకడు విద్రోహం అనిరకరకాలు మాట్లాడతావున్నారు చరిత్రను వక్రీకరించడానికి ఆడుతున్న నాటకం అని అన్నారు. ఆరోజు నైజాము రాజుల కింద జాగిర్దారులుగా జమీందారులుగా సంస్థాన దారులుగా ఉన్న వీళ్లు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఆ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే ఎర్ర జెండాలు తప్ప మరొకటి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కమ్మరి సాయిలు, ప్రకాష్ , మధు రాములు, రాజు, పోతంగల్ సాయిలు గేమిసింగ్, సరాప్ కిషన్ రావు, లక్ష్మీ, పూరి భాయ్ పాల్గొన్నారు.

వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, కలెక్టర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన వినాయకుని వేడుకలను ఎప్పటిలాగే సహృద్భావ వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలని, గణనాథుడి కృపాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కామారెడ్డి బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మె దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ సిబ్బందికి న్యాయం జరిగే వరకూ బిజెపి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదమ్మ, పట్టణ అధ్యక్షులు నరసింహులు, బీజేవైఎం మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ, అంగన్వాడీ సిబ్బంది, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిరాజుల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-భిక్కనూర్

ముదిరాజుల ఐక్యతతోనే సంఘం అభివృద్ధి చెందుతుందని కామారెడ్డి బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ముదిరాజ్ కళ్యాణ మండపం పనులకు పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బండి రాములు, ఎంపీటీసీ సభ్యురాలు బండి చంద్రకళ, మండల బిజెపి అధ్యక్షులు రమేష్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ, పట్టణ బిజెపి అధ్యక్షులు నరసింహులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు డాక్టర్ రాజంపేట సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ సమైక్యత దినోత్స వేడుకలు

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో తెలంగాణ సమైక్యత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రజా ప్రతినిధులు, నాయకులు, జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.

విజయభేరి సభకు తరలిన నాయకులు



పిట్లం నుంచి..



రామారెడ్డి నుంచి తరలుతున్న నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్/పిట్లం/రామారెడ్డి

సదాశివనగర్ లో ని కాంగ్రెస్ నాయకులు ఆదివారం బహిరంగ సభకు పార్టీ మండల అధ్యక్షులు సంతోష్ పాటిల్ ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దెల బాగయ్య తదితరులు తరలివెళ్లారు.

పిట్లం : కాంగ్రెస్ పార్టీ జుక్కల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గంగారాం ఆధ్వర్యంలో మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాల నాయకులు ప్రత్యేక వాహరనాలల్లో సభకు తరలివెళ్లారు.

రామారెడ్డి : హైదరాబాదులోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ విజయభేరికి మండలం నుండి వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం తరలి వెళ్లారు. తరలి వెళ్ళిన వారిలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మండల్ మద్దికుంట నర్సాగౌడ్, జిల్లా నాయకులు ధన్సింగ్, సల్మాన్, పోతుల భాస్కర్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు తరలి వెళ్లారు.

భిక్కనూర్ : రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నిర్వహించిన విజయభేరి సభకు మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు హైదరాబాదుకు తరలి వెళ్లారు.



భిక్కనూర్ నుంచి

పంజాబ్ మాజీ సీఎంతో ఎన్నారై సుధాకర్ చర్చలు



మాసీ సీఎంతో మాట్లాడుతూ..

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓవర్సీస్ స్పోక్ పర్సన్ ఆర్ సుధాకర్ గౌడ్, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి చట్ అంకిత్ సింగ్ చన్నితో ఆదివారం చర్చలు జరిపారు. ఆయనకు అన్ని రంగాల్లో అపారమైన జ్ఞానం ఉందని, పార్టీ పట్ల చాలా నిబద్ధత కలిగిన నాయకుడని, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వ్యక్తి అని ఓవర్సీస్ స్పోక్ పర్సన్ సుధాకర్ గౌడ్ కొనియాడారు.

డిపోపై రాజకీయం చేస్తున్న కాంగ్రెస్, బిజెపి

- ఆర్టీసీ చైర్మన్‌తో కలిసి భీంగల్ డిపోను ప్రారంభించిన మంత్రి వేముల

నవతెలంగాణ-భీంగల్



డిపోను ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

భీంగల్ మండల వాసుల చిరకాల వాంఛ అయిన భీంగల్ బస్ డిపోను కాంగ్రెస్ పార్టీ నష్టాల పేరుతో మూసివేసిందని కానీ ఇప్పుడు కాంగ్రెస్ , బిజెపి పార్టీలో డిపోను తెరిపించాలని రాజకీయం చేస్తు రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నించాయని కానీ మండల వాసుల సౌకర్యార్థం బిఆర్ఎస్ పార్టీ బస్ డిపోపున ప్రారంభానికి కంకణం కట్టుకొని ప్రారంభించామన్నారు ఆదివారం ఆర్టీసీ చైర్మన్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి భీంగల్ బస్ డిపోను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నపుడు భీమ్ గల్ బస్ డిపోను మూసివేశారని, మళ్ళీ కాంగ్రెస్ వాళ్ళే బస్ డిపో అంటూ గొడవలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. ప్రతిపక్షాల పార్టీలు ఎన్ని ఎత్తులు వేస్తారో అంతకు మూడింతల ఎక్కువ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ చేస్తుందని అన్నారు. రాష్ట్రం లో ఎక్కడ లేనన్ని సిసి రోడ్లు డ్రైనేజీ భీంగల్ లో వేయించి ఎంతో అభివృద్ధి చేశాము కాబట్టి ప్రజలు మళ్ళీ బిఅర్ఎస్‌ను గెలిపిస్తారన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ...14 సంవత్సరాల క్రితం మూత పడ్డ బస్ డిపో సేవలను ప్రజలకు అందించాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పట్టుబట్టారని అన్నారు. కేవలం రెండు నెలల్లోనే భీమ్ గల్ బస్ డిపో ను పున ప్రారంభించు కున్నామని అన్నారు . రవాణా సౌలభ్యాన్ని మరింత సులువు చేసేందుకు మరిన్ని కొత్త బస్ లను కేటాయించి భవిష్యత్ లో భీమఖ్‌గల్ నుండి తిరుపతి కి కూడా బస్‌లను నడపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ జెడ్పిటిసి చౌటుపల్లి రవి ,ఎంపీపీ ఆర్మూర్ మహేష్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు నరసయ్య లక్ష్మణ్ ఆర్మూర్ ఆర్డీవో వినోద్ కుమార్, ఆర్టీసీ అధికారులు,. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మట్టి కథ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్ సందడి

నవతెలంగాణ-నిజామాబాద్

ఎవరితను..ఎక్కడివాడు...ఎన్ని సినిమాలు చేసిండు... సినిమా ఇండస్ట్రీలో ఎప్పుడో ఎంటర్ అయ్యి ఎన్నో హిట్లు కొట్టిన స్టార్ హీరో యినట్లుగా ప్రేక్షకులను ఉర్రూతలూగించిండు. చమక్ చమక్ మనే మెరుపులాంటి మాటలతో నిజామాబాద్ కుర్ర కారును నివ్వెర పోయేలా చేసిండు. చల్ చయ్య చయ్య అనే షారుక్ ఖాన్ పాటకు అదిరేటి స్టెప్పులతో యువతను కేరింతలు కొట్టించి వారి మనసులు దోచేసిండు. ఆటలతో మాటలతో అందరినీ అలరించిన ఇందూరు బిడ్డ ఇండియన్ సినిమా ఇండస్ట్రీని ఊపేస్తాడనిపించిండు. ఆయనే మన జిల్లా మట్టిలో నుండి వచ్చిన మాణిక్యం మట్టి కథ సినిమా కథానాయకుడు అజయ్ వేద్. నిజామాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో సినిమా టీజర్‌ని సీరియస్‌గా తిలకిస్తున్న ప్రేక్షకులకు చేతిలో రోజా పూలతో హాయ్.. హలో.. నిజామాబాద్ అంటూ మెరుపుతీగలా ప్రత్యక్షమై మధ్య మధ్యలో కొందరికి ప్రేమగా రోజా పూలు అందిస్తూ కొంటెగా సెటైర్లు



వేస్తూ స్టేజ్ ఎక్కి ఎక్కగానే అప్పుడే మొదలైన పాటకు స్టెప్పులేస్తుంటే చూస్తున్న ప్రేక్షకులంతా కేరింతలతో హొరెత్తించారు. హీరో అజయ్ వేద్ మాట్లాడే మాట మాటకు యువత నుండి అమోఘమైన స్పందన వచ్చింది. కేరింతలతో ఉర్రూతలూగు తున్న యువతకు షారుక్ ఖాన్ మాటలు చెప్పి యువత 'అనుకుంటే అసాధ్యం అనేది లేదు' అనే మెసేజ్ ని యువత మెదల్లలోకి ఎక్కించాడు. మీరు ఏదైనా అనుకుంటే అవుతుందా అని హీరో అడగగానే "బరాబర్ అవుతుంది" అని యువత నుండి రెస్పాన్స్ రప్పించాడు అజయ్ వేద్. మట్టి కథ సినిమా నిర్మాత అప్పిరెడ్డి సినిమా ఇండస్ట్రీలో పేరుగాంచిన హీరోలని తీసుకొని సినిమా తీయడం కాకుండా తెలుగు సినిమా ఇండస్ట్రీకి ప్రతిభ ఉన్న కొత్తతరం హీరోలను అందించే లక్ష్యం గలవాడని అజయ్ వేద్ అన్నాడు. మళ్లీ ఆ వెంటనే మట్టి కథ సినిమాలోని 'సల్లగుండు సల్లగుండు' అనే పాటకు అజయ్ వేద్ ప్రేక్షకులను స్టేజ్ పైకి ఆహ్వానించి వారిలో కలిసి స్టెప్పులేసి పాట చివరి చరణానికి ప్రేక్షకులందరితో స్టెప్పులు వేయించి అదరగొట్టాడు. సినిమా దర్శకుడు పవన్ కడియాల మాట్లాడుతూ తెలంగాణ పల్లెటూరు కథాంశంగా తెరకెక్కించిన సినిమాకు తొమ్మిది అవార్డులు దక్కడం సంతోషంగా ఉందన్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్ ఏమీ లేకుండా సహజ సిద్ధంగా తీసిన ఈ సినిమా అందరి మనసులు దోచుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా ఈనెల 22 నాడు థియేటర్లలో విడుదల కానున్నదని అందరూ సినిమా చూసి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వెక్టార్ కాలేజ్ చైర్మన్ జోషి డైరెక్టర్ సంతోష్ సినిమా బృందం శ్రీనివాస్ రావు రుచిత అక్షయ్ తేజ సతీష్ వాఖ్యాత కోకిల నాగరాజు, అంజలి, తదితరులు పాల్గొన్నారు.